# నిజం చెప్పుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

NIJAM News — Voice of Truth

సూర్యాపేట | బుధవారం | 16-04-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 47 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### కాకాణిపై సోమిరెడ్డి ఫైర్

మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాకాణి ఒక పిరికిపంద అని, సవాళ్లు విసిరి ఇప్పుడు కేసులకు భయపడి పరారీలో ఉన్నారని ఆయన ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై అక్రమంగా కేసులు బనాయించారని, అయితే తాను కాకాణిలా పారిపోకుండా వాటిని ఎదుర్కొన్నానని సోమిరెడ్డి పేర్కొన్నారు.



## పార్టీ గీత దాటితే

# ఊరుకునేది లేదు..

- పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని హితవు
- మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అన్న ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత పార్టీ ఎమ్మెల్యేలకు హెచ్చరిక జారీ
- పార్టీకి ఇబ్బంది కలిగించాలని ఎవరైనా చూస్తే వారే ఇబ్బంది పడతారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2

హైదరాబాద్,ఏప్రిల్15,(నిజం చెపుతాం)తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత పార్టీ ఎమ్మెల్యేలకు హెచ్చరిక జారీ చేశారు. పార్టీ గీత దాటితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హెటల్‌లో జరుగుతున్న కాంగ్రెస్ శాసనసభా పక్షం(సీఎల్పీ) సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పార్టీకి ఇబ్బంది కలిగించాలని ఎవరైనా చూస్తే వారే ఇబ్బంది పడతారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని గుర్తించాలని హితవు పలికారు.మంత్రి వర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. ఈ విషయంలో ఎవరేమి మాట్లాడినా ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు.ఎమ్మెల్యేలు రేపటి నుంచి గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. తాను కూడా మే ఒకటో తారీఖు నుంచి ప్రజల్లోకి వెళతానని అన్నారు. మొన్నటి వరకు మనపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ విమర్శలు చేసేవారని, ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా రంగంలోకి దిగారని అన్నారు. తెలంగాణ పథకాలతో మోదీ ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతోందని వ్యాఖ్యానించారు.పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉప యోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగేకాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఎవరూ సోషల్మి డియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నిం చారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్కు పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది.

## గ్లోబల్ బిజినెస్ హబ్

# హైదరాబాద్...

- ప్రభుత్వ ప్రైవేటు-భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి
- ఇతర నగరాలకన్నా హైదరాబాద్లో 56శాతం వృద్ధిరేటు
- సిటిజన్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్15,(నిజం చెపుతాం) గ్లోబల్ బిజినెస్ హబ్ హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు.అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు."ఢిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. గతేడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్ ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జాతీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో ౧ తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుంది. పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం! చేస్తున్నాయి ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు" అని శ్రీధర్ బాబు అన్నారు.

## ఏపీలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు

# కేబినెట్ ఆమోదం

- సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం
- పలు కీలక అంశాలపై చర్చ
- ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్ కు పచ్చజెండా
- మీడియాకు వివరాలు తెలిపిన మంత్రులు

అమరావతి,ఏప్రిల్15,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన రాష్ట్ర మంత్రిమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో పాటు రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలకు నిధులు, ఐటీ అభివృద్ధికి భూ కేటాయింపులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై కూడా మంత్రిమండలి నిర్ణయాలు తీసుకుంది. ఈ మేరకు మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, నిమ్మల రామానాయుడు, అనిత మీడియాకు వివరాలు తెలిపారు.



### ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ కు పచ్చజెండా...

షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు, వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక, సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్‌ను సిద్ధం చేశారు. దీనికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది.



## చైనాలో కార్చిచ్చు

# బీభత్సం..

బీజింగ్: చైనాలో కార్చిచ్చు బీభత్సం సృష్టిస్తోంది. ఉత్తర చైనాలోని షాంగ్జీ ప్రావిన్స్ లింగ్ చౌన్ కౌంటీలో మంగళవారం కార్చిచ్చు చెలరేగింది. దీంతో మంటలను అదుపుచేసేందుకు 3వేల మందికి పైగా సిబ్బందిని రంగంలోకి దించినట్లు అధికారులు వెల్లడించారు. గత శనివారం పొరుగున ఉన్న హుగువాన్ కౌంటీలో చెలరేగిన ఈ కార్చిచ్చు.. ఆదివారం బలమైన గాలుల కారణంగా లింగ్చువాన్ లియుక్వాన్ టౌన్షిప్ వరకు వ్యాపించిందని స్థానిక అధికారులు వెల్లడించినట్లు అక్కడి మీడియా పేర్కొంది పెద్ద ఎత్తున ఎగసిపడుతోన్న మంటల్ని అదుపు చేసేందుకు ఐదు హెలికాప్టర్లను రంగంలోకి దించారు.బోయింగ్ విమానాల డెలివరీలు తీసుకోవద్దు. చైనా ఆదేశాలు మరోవైపు, ఇప్పటివరకు లింగ్ చౌన్ నుంచి 266 మందిని ఖాళీ చేయించారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు తెలిపారు కార్చిచ్చును అదుపు చేసేందుకు పెద్ద ఎత్తున సహాయక చర్యలు కొనసాగుతున్నప్పటికీ బలమైన గాలులు వీయడం, సంక్లిష్టమైన భూభాగం, దట్టమైన, మండే స్వభావం కలిగిన వృక్ష సంపద వంటివి సవాల్గా మారుతున్నాయని అధికారులు తెలిపారు..

# దమ్ముంటే చర్చకు రావాలి

- కాకాణిపై సోమిరెడ్డి ఫైర్
- తాను గతంలో ధైర్యంగా కేసులు ఎదుర్కొన్నానని వెల్లడి
- అప్పట్లో కాకాణి రెండు నెలలు హెడ్ కానిస్టేబుల్ ముందు సంతకాలు పెట్టారని ఎద్దేవా
- అయినా సిగ్గురాలేదని విమర్శలు



అమరావతి,ఏప్రిల్15,(నిజం చెపుతాం) మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డిపై సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాకాణి ఒక పిరికిపంద అని, సవాళ్లు విసిరి ఇప్పుడు కేసులకు భయపడి పరారీలో ఉన్నారని ఆయన ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై అక్రమంగా కేసులు బనాయించారని, అయితే తాను కాకాణిలా పారిపోకుండా వాటిని ఎదుర్కొన్నానని సోమిరెడ్డి పేర్కొన్నారు.

## తొలిసారిగా సోనియా, రాహుల్ గాంధీపై

# ఈడీ ఛార్జిషీట్

- మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ
- కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేరును కూడా చేర్చిన ఈడీ
- ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ




## కామారెడ్డి జిల్లా బాన్సువాడ బీఆర్ఎస్

# సన్నాహక సమావేశం

- బీఆర్ఎస్ కార్యకర్తలను బెదిరిస్తున్నారని కొందరిపై ఆరోపణలు.. తీవ్ర హెచ్చరిక
- బెదిరింపులకు పాల్పడితే 'పింక్ బుక్'లో పేర్లు నమోదు చేస్తామని వార్నింగ్
- అధికారులు, నాయకులు ఎవరైనా వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ

2



హైదరాబాద్,ఏప్రిల్15,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరింపులకు గురి చేస్తే సహించేది లేదని, వారి పేర్లను 'పింక్ బుక్'లో రాసి పెడతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్వరంతో హెచ్చరించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు కాంగ్రెస్ నేతల తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పార్టీ గీత దాటితే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకునేది లేదు

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విష యంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మె ల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చి నట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతి పక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉ ంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలం గాణ మోడల్పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్రెడ్డి ప్రశ్నిం చారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు అడ్వకేట్ బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ఆలేరు ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం మంగళవారం నాడు ప్రమాణస్వీకారం చేశారు.తాజా మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ అధ్యక్షతన బార్ అసోసియేషన్ ఎన్నికల నిర్వహించారు.అధ్యక్షులు మిరియాల వనమరాజు అధ్యక్షతన ఎన్నికల అధికారులు హనుమంతు,సిద్ధులు,మురళీకృష్ణ నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేశారు.ఇటీవల జరిగిన బార్ ఎన్నికల్లో అధ్యక్షులుగా మిరియాల వనమరాజు ఎన్నికయ్యారు.ఆయనతోపాటు ఉపాధ్యక్షుడు తుంగ హరికృష్ణ,ప్రధాన కార్యదర్శిగా ఎండి.చాంద్ పాషా,సహాయ కార్యదర్శిగా రావుల రవీందర్,కోశాధికారిగా ఫారునది రవికుమార్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన న్యాయవాదులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.న్యాయవాదులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము



చేయకుండా న్యాయవాదుల హక్కుల కోసం కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ అధ్యక్షుడు జూకంటి రవీందర్ పాల్గొని నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగించారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు: తొలిసారిగా సోనియా, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్

నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పేర్లను పేర్కొంది. ఇదివరకే ఈ కేసుతో సంబంధం ఉన్న ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు జారీ చేసింది.తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిత్రోడా పేర్లను పేర్కొంటూ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఏప్రిల్ 25వ తేదీన ప్రత్యేక కోర్టు ఈ కేసును విచారించనుంది.సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే మొదటిసారి. హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల్లోనే ఈ పరిణామం చోటుచేసుకుంది.

# బరిగే శ్రీనివాస్ కుమారుడిని పరామర్శించిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ అధ్యక్షుడు బరిగే శ్రీనివాస్ ముదిరాజ్ కుమారుడు బరిగే వెంకటేష్ ప్రమాదవశత్తు కింద పడడం వల్ల లెగ్మెట్ కట్ అవ్వడం జరిగింది. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మంగళవారం నాడు వెంకటేష్ పరామర్శించడం జరిగింది.వారితోపాటు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఎజాస్,వెంకటరాజు,గంధమల్ల అశోక్,ఆరె ప్రశాంత్,సిద్ధుల,పర్రె రమేష్, బహదూర్ పేట నరసింహులు,అఖిల్,జాంగిర్,కాసుల భాస్కర్ మరియు కార్యకర్తలు ఉన్నారు.



# కామారెడ్డి జిల్లా బాన్సువాడ బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

పార్టీ 24వ వార్షికోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ, బీఆర్ఎస్ కార్యకర్తలకు కొందరు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారనే సమాచారం తనకు అందిందని తెలిపారు. “ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లు బరాబర్ పింక్ బుక్‌లో రాస్తాం. విడిచి పెట్టేదైతే లేదు. కార్యకర్తలు ఏమీ ఆలోచించవద్దు, ధైర్యంగా ఉండండి” అని ఆమె భరోసా ఇచ్చారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తావన తెస్తూ, “కేసీఆర్ సార్ మంచోడు కావచ్చు. నేను కొంచెం రౌడీ టైప్. ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టేది లేదు” అని కవిత వ్యాఖ్యానించారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన వారిని, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పిన వారిని తాను క్షమించే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. బెదిరింపులకు పాల్పడేది నాయకులైనా, అధికారులైనా ఎవరినీ వదిలిపెట్టబోమని ఆమె తేల్చి చెప్పారుతాము అధికారంలో ఉన్నప్పుడు ఎన్నడూ అరాచకాలకు పాల్పడలేదని, కేవలం అభివృద్ధి, సంక్షేమంపైనే దృష్టి సారించామని కవిత గుర్తు చేశారు. ఇప్పుడు కొందరు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టాలని చూడటం సరికాదన్నారు. “మీ తాట తీస్తాం అంటే భయపడేటోళ్లు ఇక్కడ ఎవరూ లేరు. మీ తాత, ముత్తాత, జేజమ్మ దిగివచ్చినా కూడా భయపడేది లేదు” అంటూ ఆమె కార్యకర్తల్లో స్థైర్యం నింపే ప్రయత్నం చేశారు

# బిఆర్ఎస్వి పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించిన శివరాత్రి విద్యాసాగర్

సంస్థాన్ నారాయణపురం,ఏప్రిల్15,(నిజం చెపుతాం):ఏప్రిల్ 27 వరంగల్ లో జరిగే బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో వేములవాడ లక్ష్మీనరసింహ ఆలయ నుండి యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వరకు చేపట్టిన పాదయాత్రకు నారాయణపురం మండలం గుడిమల్కాపురం గ్రామం నుండి బయలుదేరిన బిఆర్ఎస్వి పాదయాత్రను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శివరాత్రి విద్యాసాగర్ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి,నాయకులు మన్నె చిత్రసేనారెడ్డి,సిద్ధ గొని శ్రీను,బోయ శ్రీరామ్,నలప రాజు రమేష్,మహేందర్,ఫర్హాన్,పగిలిన



శ్రీకాంత్,పాల్గొన్నారు

# బిఆర్ఎస్వి, యూత్ పాదయాత్రను ప్రారంభించిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

వలిగొండ ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)

బీఆర్ఎస్ పార్టీ 25వ వసంతంలో అడుగుపెడుతున్న తరుణంలో ఈనెల 27న వరంగల్ లో తలపెట్టిన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగం ఆధ్వర్యంలో మత్స్యగిరిగుట్ట నుండి యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పాదాల వరకు తలపెట్టిన పాదయాత్రను మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేష్, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదిరి కిషోర్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే భూడిద బిక్షమయ్య గౌడ్, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు



చింతల వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా నాయకులు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేత

ఆలేరు ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)వ్యవసాయ కార్మిక సంఘం గుండ్లగూడెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపీడీవఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ ఎండ తీవ్రతరంగా ఉన్న సందర్భంలో ఉపాధి కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే ఇవ్వాలని,జనవరి నెల వరకే బిల్లులు వచ్చయని కానీ ఫిబ్రవరి,మార్చి ఏప్రిల్ సంబంధించిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని,ఉపాధి కూలీలకు గ్యాస్ సబ్సిడీ పడడం లేదని,గ్యాస్ సబ్సిడీ వెంటనే ఇవ్వాలని అలాగే హెచ్.పీ గ్యాస్ బండి గ్రామంలోకి వచ్చేటట్టు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఎంపీడీవో వినతి పత్రం అందజేయడం జరిగింది.ప్రతి కుటుంబానికి జాబ్ కార్డు ఇవ్వాలని,కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని,సకాలంలో డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో ను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి



లక్ష్మీనారాయణ,మిట్ట శంకరయ్య,మేకల బాలరాజు,నంగునూరు మల్లేష్, ఈరసరపు సోములు,రమణమ్మ,పుష్పమ్మ,చెక్కిళ్ల అంజమ్మ,అలివేలు,భీమగాని శోభ,గిరిజ,మరిగడి పాపమ్మ,భూలక్ష్మి,జంగిడి లలిత,మిట్టపల్లి మణెమ్మ,మైరం లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భారీ అగ్ని ప్రమాదం ఇల్లు పూర్తిగా దగ్నం

**- పరిశీలించిన ప్రజా గాయిని వేముల పుష్పక్క**

నకిరేకల్ ఏప్రిల్ 15 ( నిజం చెపుతాం ) సోమవారం నకిరేకల్ పట్టణానికి చెందిన సెంటెన్స్ స్కూల్ వాచ్మెన్ పజ్జూరి కృష్ణ ఇల్లు ప్రమాదవశాత్తు పూర్తిగా దగ్ధం అయ్యింది విషయాన్ని తెలుసుకొని ప్రమాద సంఘటన స్థలాన్ని ప్రజా గాయిని శ్రీ వేముల పుష్పక్కపరిశీలించారు. జరిగిన నష్టాన్ని స్వయంగా బాధితులను అడిగి తెలుసుకున్నారు.బాధితులు మాట్లాడుతూ కట్టుబట్టలతో సహా సర్వం కోల్పోయామని మీరే మాకు అండగా ఉండాలని ఈ ప్రమాదాన్ని ఊహించలేదు అని వాపోయారు. బాధితులకు కావాల్సిన నిత్యావసరాల కోసం ఆర్థిక సహాయం అందజేసిన ప్రజా గాయని వేముల పుష్పక్క ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చ్కెర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, కౌన్సిలర్లు తదితరులు ఉ



న్నారు..

# జై కేసారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

చౌటుప్పల్,ఏప్రిల్ 15(నిజం చెపుతాం): చౌటుప్పల్ మండల కేంద్రంలోని జై కేసారం గ్రామంలో నా బార్డ్ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారంవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,మరియు డైరెక్టర్లు,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్,మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,సింగల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,మండల



అధ్యక్షులు బోయ దేవేందర్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మొగుదాల రమేష్ గౌడ్,మాజీ సర్పంచ్ కోర్పూరి సైదులు,ఢిల్లీ శేఖర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మందుల శ్రీశైలం,మాధగోని శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్‌లో శిశు సంక్షేమం పై అవగాహనా

తుర్కపల్లి, ఏప్రిల్ 15(నిజం చెపుతాం) :మండలం లోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ,చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ తుటి మహిపాల్ ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ సభ్యులకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అవగహన కల్పించారు. పిల్లలకు రక్షణ సంరక్షణ, బాల్యవివాహాలు, విధి బాలలు, అక్రమ దత్తత జరిగిన, ఆశ్రయం లేని పిల్లలకు ఆశ్రయం కల్పించాలన్న, చైల్డ్ హెల్ప్ లైన్ కి ఫోన్ చేయాలనీ తెలిపారు.పిల్లలకు ఉన్నత చదువులు అందించాలని విద్య తోటే వారు ఉజ్వల భవిష్యత్తు పొందుతారని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసిన వారి సమాచారం గొప్యంగా ఉంచుతామనీ తెలిపారు.



# చౌటుప్పల్ లోని అమ్మానాన్న అనాధాశ్రమాన్ని సందర్శించిన ప్రముఖ హాస్య నటులు బాబు మోహన్





చౌటుప్పల్,ఏప్రిల్ 15(నిజం చెపుతాం) చౌటుప్పల్ మండల కేంద్రంలోని అమ్మ నాన్న అనాధ ఆశ్రమాన్ని ప్రముఖ హాస్య నటులు,మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ మంగళవారం సందర్శించారు.మొదట శివాలయంలో ఘనంగా పూజలు నిర్వహించి ఆ తరువాత నూతనంగా నిర్మిస్తున్నటువంటి శివాలయానికి వారి చేతుల మీదుగా ఇటుక అందజేశారు.అనంతరం ఆనాధలు ఉన్నటువంటి భవనానికి చేరుకొని వారిని పలకరించారు. వారిని చూసి చలించిపోయారు.తన కుమారుని జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేసిన "పవన్ బాబు మోహన్ చారిటబుల్ ట్రస్ట్"ద్వారా ఇలా తను కూడా, అనాధలు,నిరుపేద విద్యార్థులు,మరియు నిరుద్యోగులకు సేవలు చేస్తానని చెప్తూ ఆశ్రమం యొక్క పరిసరాలు అన్నీ విక్షించారు.వారికీ చాలా నచ్చి అనాధాశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్ ను అభినందించారు. తర్వాత పునర్జన్మ కార్యక్రమం లో భాగంగా ఒక అనాధకు పూర్తిగా పునర్జన్మ తన చేతుల మీదగా జరిపించారు.తానకు ఇలాంటి సేవ చేసే భాగ్యం కల్గినందుకు పూర్వజన్మ సుకృతంగా భవిస్తున్నాను అని తెలియజేశారు. అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్ వారికీ దన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గట్టు శ్రావణి,శ్యామ్,విరహత అలీ,రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్‌లో శిశు సంక్షేమం పై అవగాహనా

తుర్కపల్లి, ఏప్రిల్ 15(నిజం చెపుతాం) : మండలం లోని ఇబ్రహీంపూర్ గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ,చైల్డ్ హెల్ప్ లైన్ కేసు వర్కర్ తుటి మహిపాల్ ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ సభ్యులకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి అవగహన కల్పించారు. పిల్లలకు రక్షణ సంరక్షణ, బాల్యవివాహాలు, విధి బాలలు, అక్రమ దత్తత జరిగిన, ఆశ్రయం లేని పిల్లలకు ఆశ్రయం కల్పించాలన్న, చైల్డ్ హెల్ప్ లైన్ కి ఫోన్ చేయాలనీ తెలిపారు.పిల్లలకు ఉన్నత చదువులు అందించాలని విద్య తోటే వారు ఉజ్వల భవిష్యత్తు పొందుతారని చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి ఫోన్ చేసిన వారి సమాచారం గొప్యంగా ఉంచుతామనీ తెలిపారు.



# రేపు జరిగే విస్తృతస్థాయి సమావేశాని విజయవంతం చేయగలరు..



తుర్కపల్లి, ఏప్రిల్ 15(నిజం చెపుతాం) అనగా 16/4/2025 బుధవారం రోజున జరిగే బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షతన తుర్కపల్లి మండల విస్తృతస్థాయి సన్నాహక సమావేశం నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి సమావేశాని విజయవంతం చేయాలనీ బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి కోరారు.ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,డిసిసిబి చైర్మన్ గొంగడి మహేందర్ రెడ్డి,అలాగే ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్,మరియు రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి,సుధాగాని హరిశంకర్ గౌడ్ పాల్గొంటున్నారు అని, ఇట్టి సమావేశాని కి బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు భారీ ఎత్తున పాల్గొనవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పోగుల ఆంజనేయులు,కల్లూరి ప్రభాకర్ రెడ్డి,హరి నాయక్,దత్తాయపల్లి మాజీ ఎంపీటీసీ గిద్దె కరుణాకర్,భూక్యా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నేత దుగ్గన జన్మదినం సందర్భంగా రక్తదానం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 15: -ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు దుగ్గన నాగరాజు (బాబ్జి)జన్మదిన వేడుకలు స్థానిక సూర్యకళా మందిరంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పండితులు వేదాశీర్వచనం అందించగా అభిమానుల కోలాహలం మధ్య బాబ్జి భారీ కేకును కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీ యువసేన స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుగ్గన అభిమానులు స్వచ్ఛంద రక్తదానం చేశారు.

ముందుగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, టీడీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, కాకినాడ సూపర్ బజార్ చైర్మన్ ప్రెసింగి ఆదినారాయణ, జనసేన రాష్ట్ర కమిటీ సభ్యుడు బొలిశెట్టి సత్య, కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, చిక్కాల దొరబాబు, సుబ్బారావు, ఆకుల శ్రీనివాస్, బలగం ప్రసన్న కుమార్, డాక్టర్ చిట్ల కిరణ్, సంగిశెట్టి అశోక్, ఆకుల వెంకటరమణ పలువురు కూటమి నాయకులు, నగర ప్రముఖులు బాబ్జికి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ




యువసేన బ్లడ్ బ్యాంక్ వారికి సుమారు 460 యూనిట్ల రక్తాన్ని బాబ్జి అభిమానులు దానం చేశారు. అనంతరం జనసేన పార్టీలో సేవలందిస్తున్న పలువురు వీర మహిళలకు బాబ్జి చీరలను పంపిణీ చేశారు. తనకు ఎటువంటి కానుకలు వద్దని రక్తదానం ఇస్తే తద్వారా పలువురుకి ప్రాణదానం కలుగుతుందని బాబ్జి తన అభిమానులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# మేడపాడు లో ఘనంగా సత్తెమ్మ తల్లి సంబరం





కాకినాడ, ఏప్రిల్ 15 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా పెద్దాపురం నియోజవర్గం సామర్లకోట మండలం జి, మేడపాడు గ్రామంలో ఆలయ ధర్మకర్త నాడి పిల్లి సోమేశ్వరరావు, అరుణ దంపతులు ఆధర్యంలో సత్తెమ్మ తల్లి సంబరం ఘనంగా నిర్వహించారు, తెల్లవారుజామునుంచే అమ్మవారిని భక్తులు దర్శనం చేసుకున్నారు, ఈ అమ్మవారిని మేడపాడు సర్పంచ్ పట్టాని వెంకట్రావు, దేవి దంపతులు దర్శించుకుని పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పటాని వెంకట్రావు మాట్లాడుతూ జి,మేడపాడు గ్రామంలో రామారావు పేట లో ఉన్న సత్తెమ్మ తల్లి సంబరం ఎంతో వైభవంగా జరిగింది అన్నారు, సత్తెమ్మ తల్లిని నిలిపి 14 సంవత్సరాలు అయ్యిందని, అప్పటినుంచి కూడా పతి రెండు సంవత్సరాలకు ఒకసారి సత్తెమ్మ తల్లికి అంగరంగ వైభవంగా సంబరం చేయడం జరుగుతుందన్నారు, సత్తెమ్మ తల్లిని నిలిపిన అప్పటినుంచి నాడి పిల్లి సోమేశ్వరరావు, అరుణ దంపతులు ఆధ్వర్యంలో ఇది ఏడవసారి గ్రామస్తుల సహకారంతో సంబరం చేయడం జరిగిందన్నారు, అలాగే గ్రామంలో ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, భోగభాగ్యాలతో ఉండి అమ్మ వారి ఆశీస్సులు ఉండాలనే మంచి ఉద్దేశంతో సత్తెమ్మ తల్లి సంబరం జరిపిస్తున్న రామారావు పేట పెద్దలకు గ్రామస్తులకు ముఖ్యంగా ఈ కార్యక్రమానికి ఎంత ఖర్చుఅయినా వెనకాడకుండా అతి రెండు సంవత్సరాలకు ఒకసారి సంబరాన్ని జరిపించే నాడి

# శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా జమునా నగర్ నందు భారీ అన్నదాన కార్యక్రమం...





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు )ఏప్రిల్ 15 -శ్రీ సీతారాముల కమిటీ సభ్యులు అందరూ కలిసి దాతలు సహకారంతో జమలమడక రామ్మోహన్రావు గురువుగారి ఆశీస్సులతో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా తోలుబొమ్మలాట కళాకారుడు తోట బాలకృష్ణ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట మండలం మాధవపట్నం గ్రామంలో స్థానిక జమున నగర్ నందు భారీ అన్నదాన కార్యక్రమం గురువుగారి చేతులు మీదుగా అన్న ప్రసాద వితరణ వద్దన కార్యక్రమం ఘనంగా ప్రారంభించినారు. శ్రీ సీతారాముల కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు. భక్తులూ కీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా సుమారుగా 1000 మంది కి వర్షాన్ని కూడా లెక్కచేయకుండా భక్తులు అందరికీ అన్న సంతర్పణం, నిర్వహించినారు .స్వామి వారి దర్శనం తీర్థ ప్రసాదాలు మరియు స్వామి వారి కృపకు పాత్రులు అయినారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అభయాంజనేయ ఆలయం చుట్టూ ఆక్రమణల చెర!

**- ప్రైవేట్ వ్యక్తుల ఆధీనంలో ఉన్న గుడి చుట్టూ రాజకీయ గ్రహణం...**

**౨ ఎల్ ఐ జి కాలనీ మెయిన్ డ్రైన్ పూడిక తొలగించాలని కాలనీ వాసులు డిమాండ్**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) ఏప్రిల్ 15: -గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తామన్న కూటమి ప్రభుత్వంలో కూటమి నేతలే ఆక్రమణ దారులకు వెన్నుతొట్టి ప్రోత్సహించడం ఆశ్చర్యంగా ఉందని రమణయ్యపేట కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి..రమణయ్య పేట పంచాయతీ పరిధిలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద నాలుగు కాలనీ వాసులకు సంబంధించిన ప్రధాన డ్రైనేజీ కూడలి ఆక్రమణకు గురైంది అంటూ ఎల్ ఐ జి కాలనీ వాసులు తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్ ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన పంచాయతీ కార్యదర్శి జొన్నాడ నరసింహం ప్రొక్లెయినర్ తో మంగళవారం సిబ్బంది డ్రైన్ పూడిక తీత పనులు చేపట్టారు.ఎల్ ఐ జి మీదుగా మెయిన్ రోడ్డు వెళ్లే డ్రైన్ పనులు చేస్తుండగా కాలనీ వాసులకు, ఆలయ కమిటీ సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. ప్రయివేటు కమిటీ ఆధ్వర్యంలో ఆలయ మెయింటెనెన్స్ చూస్తున్న ఇద్దరు వ్యక్తులు గుడి పక్కనే ఉన్న డ్రైనేజీ మీద అనధికారికంగా అక్రమంగా నిర్మాణాలు నిర్మించారు. డ్రైనేజీ తవ్వితే మొత్తం ఆ ప్రాంతం కాళీ చేయాల్సిన సందర్భం ఏర్పడింది. దీంతో ఈ నిర్మాణాలును కాపాడుకోవడానికి దేవుడు పేరు చెప్పి వాళ్ళ భక్త జనాన్ని తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది రాజకీయ నాయకులను రంగంలోకి దింపి పంచాయతీ అధికారులు చేస్తున్న పనులు నిలుపుదల చేశారు.ఇరు వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో పంచాయతీ అధికారులు అక్కడిక్కడే పనులు నిలుపుదల చేసి వెళ్లిపోయారు.అయితే ఈ సమస్య కూటమి నేతలకే తలనొప్పి తెచ్చి పెట్టింది. ముగ్గురు టీడీపీ నేతలే అందులో ఒకరు మాజీ ఎంపీటీసీ రాయుడు అనిల్ ప్రజల పక్షాన నిలబడితే, మరో ఇద్దరు ముఖ్య నేతలు ఆక్రమణ దారులకు మద్దతు తెలపడం



కొస మెరుపు! అవసరమైతే డ్రైన్ పై అక్రమ నిర్మాణం చేపట్టిన వ్యక్తిని లోకేష్ వద్దకు తీసుకువెళ్లి మద్దతు తెలుపుతానని మరో టీడీపీ నాయకుడు చెప్పడం తో కాలనీ వసులు మీడియా వద్ద వాపోయారు.

ఎమ్మెల్యే పంతం దృష్టికి డ్రైనేజీ సమస్య...

తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపిటిసి రాయుడు అనిల్ స్థానిక సమస్యను ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తీసుకెళ్లారు. నాలుగు కాలనీ లకు ఔట్ లెట్ వెళ్లే డ్రైనేజీ కావడంతో కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. చిన్న పాటి వర్షం వస్తే నాలుగు కాలనీ లు మురికివాడల్లా తయారవుతుందని తెలిపారు.ఈ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు తో ప్రజలు బాధ అపడుతున్నారన్నారు. గుడి చుట్టూ ఉన్న డ్రైనేజీ ఔట్ లెట్ సమస్య పరిస్కరించాలని విజ్ఞప్తి చేశారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నానాజీ సంబంధిత అధికారులు తో మాట్లాడి సమస్య పరిష్కరిస్థానానికి హామీ ఇచ్చారు.

ఈఓ వివరణ...

అభయాంజనేయ ఆలయం వద్ద ఆక్రమణలు ఉంటే తొలగిస్తామని పంచాయతి కార్యదర్శి జొన్నాడ నరసింహారావు అన్నారు. ప్రధాన డ్రైనేజీ సమస్య కాలనీ వాసులు తమ దృష్టికి తీసుకొచ్చారని ప్రొక్లెయినర్ తో పూడిక తీత పనులుకూడా చేయపట్టమన్నారు.అయితే అక్కడ ఆలయం వద్ద ఉన్న డ్రైనేజీ సమస్య ఇరు వర్గాల పెద్దలు తో చర్చించి గుడికి ఎటువంటి ఇబ్బంది రాకుండా డ్రైన్ పనులు నిర్వహిస్తామన్నారు.

# అణగారినవర్గాల సామాజిక, ఆర్థిక సాధికారతకు అంబేద్కర్ చేసిన పోరాటం సదా స్ఫూర్తిదాయకం





**- మాజీమంత్రి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్:15- అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభించిన ప్రత్తిపాటి.అణగారిన వర్గాల సామాజిక ఆర్థిక సాధికారత, విద్యకోసం అంబేద్కర్ రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ చేసిన పోరాటం సదా స్ఫూర్తిదాయకమని, సమసమాజ నిర్మాణంకోసం పాటుపడిన గొప్ప పోరాటయోధుడు అంబేద్కర్ అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పట్టనంలోని తూర్పుమాలపల్లెలో బీ.ఆర్.అంబేద్కర్ మెమోరియల్ కమిటీ ఏర్పాటుచేసిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను మాజీమంత్రి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన కబడ్డీ పోటీల నిర్వాహకుల్ని, క్రీడాకారుల్నిప్రత్యేకంగా అభినందించారు. పోటీల ప్రారంభానంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జాతీయ కబడ్డీ పోటీలు నిర్వహించాలన్న మంచి ఆలోచన వచ్చిన వెంటనే, దాన్ని ఆచరణలో పెట్టిన అంబేద్కర్ మెమోరియల్ కమిటీ నిర్వాహకుల్ని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్టు పుల్లారావు చెప్పారు. కబడ్డీ పోటీలకు జాతీయస్థాయిలో రాణించిన జట్లు కూడా రావడం స్వాగతించాల్సిన విషయమని, వచ్చిన జట్లన్నీ మంచి ప్రదర్శన కనబరిచి క్రీడాస్ఫూర్తిని చాటాలని ప్రత్తిపాటి సూచించారు. మూడురోజుల పాటు జరిగే పోటీల్ని నిర్వాహకులు సమర్థవంతంగా నిర్వహించి చిలకలూరిపేటకు మంచి పేరు తీసుకురావాలన్నారు. క్రీడాకారులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, గంగా శ్రీనివాసరావు, కందుల రమణ, గట్టినేని సాయి, పిల్లి కోటి, పిల్లి లెనిన్, మైల గణేష్, గేరా రాము, రాజ్ కమల్, వడ్డాని సుబ్బారావు వడ్డాని చిన్న కొప్పుల రాంబాబు, మాణిక్యరావు, తదితరులు పాల్గొన్నారు

# నోవాటెల్ లో సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్‌లో సీఎం ఎక్కిన లిఫ్ట్ లో స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఎనిమిది మంది ఎక్కాల్సిన లిఫ్ట్ లో 13 మంది ఎక్కడంతో మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తుకంటే లిఫ్ట్ కిందికి దిగింది. దీంతో అధికారులు ఆందోళనకు గురయ్యారు. అటు హెూటల్ సిబ్బంది, అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే లిఫ్ట్ ఓపెన్ చేసి సీఎం రేవంత్‌ను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.అనంతరం సీఎంను అధికారులు వేరే లిఫ్ట్ లో పంపారు. త్రుటిలో ముఖ్యమంత్రికి ప్రమాదం తప్పడంతో అక్కడ ఉన్న నేతలు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సమసమాజ నిర్మాణ కోసం పాటుపడిన పోరాటయోధుడు అంబేద్కర్ : మాజీమంత్రి ప్రత్తిపాటి





చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) ఏప్రియల్: 15 దళిత సంక్షేమం, అభ్యున్నతికి ఏ పార్టీ అమలుచేయని పథకాలు టీడీపీ అమలుచేసింది : ప్రత్తిపాటి.అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా, సమాజంలోని అన్నివర్గాల ప్రజల ఐక్యతకోసం, సమసమాజ నిర్మాణంకోసం పాటుపడిన గొప్ప పోరాటయోధుడు అంబేద్కర్ అని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కోమటినేనివారిపాలెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీమంత్రి, గ్రామస్తుల్ని, కూటమిపార్టీల శ్రేణుల్ని ఉద్దేశించి మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనల్ని తెలుగుదేశం పార్టీ ఆచరణసాధ్యం చేసిందని, దళితుల సంక్షేమం, అభ్యున్నతికి దేశంలో ఏ రాజకీయపార్టీ అమలుచేయని పథకాలు అమలుచేసిందని ప్రత్తిపాటి తెలిపారు. ఉచిత విద్యుత్, అంబేద్కర్ విదేశీవిద్య, చేతివృత్తుల వారికి ఉపాధి కల్పన, చర్మకారులకు పింఛన్ల పంపిణీ వంటి అనేక పథకాలు అమలు చేసిందన్నారు. భూమి కొనుగోలు పథకంతో భూమిలేని నిరుపేద దళితుల్ని భూయజమానుల్ని చేసిన ఘనత టీడీపీదేనని ప్రత్తిపాటి తెలిపారు. 8 లక్షల ఎకరాల భూమి కొని టీడీపీ ప్రభుత్వం పేదదళితులకు పంచిందన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సుల అమలుతో దళితవర్గాలకు ప్రత్యేక గుర్తింపును తెలుగుదేశం కల్పించిందన్నారు. టీడీపీ దళితవర్గాలకు అమలుచేసిన పథకాల్ని గతప్రభుత్వం పూర్తిగా నిలిపేసి, వారిని తమస్వార్థ రాజకీయాలకు వాడుకుందని ప్రత్తిపాటి తెలిపారు. వైసీపీప్రభుత్వం ఆపేసిన పథకాల్ని కూటమిప్రభుత్వం పునరుద్ధరిస్తుందని, దళితుల జీవితాల్లో కొత్తవెలుగులు తీసుకొస్తుందని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మధన్ మోహన్, పెంటేల బాలాజీ, మద్దుమలా రవి, బడుగు జాకోబురాజు, పిల్లి కోటేశ్వరరావు తదితులున్నారు.

## ఎమ్మెల్యే మురళి నాయక్ ని కలిసిన వికలాంగుల హక్కుల పోరాటసమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 15 నిజం చెబుతాం గూడూరు మండలం అయోధ్యపురం గ్రామానికి చెందిన స్వాతి పుట్టకతోనే మానసిక వికలాంగులు వీరికి సదరం మెడికల్ సర్టిఫికెట్లు లో 75% కలదు వీరికి సర్టిఫికెట్లు ఉన్న కలెక్టర్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్న నేటి వరకు పింఛన్ మంజూరు కాలేదు కావున వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి సహకారంతో స్థానిక మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ కి తమ గోడు తెలియజేసినారు వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది దానికి స్పందించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ గూడూరు మండలం అధికార్లకు ఆదేశాలు ఇచ్చి వీరికి పింఛన్లు అందేలా చూడాలని అన్నారు ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు



## ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కొమ్మాలు నాయక్

గూడూరు ప్రతినిధి ఏప్రిల్ 15 నిజం చెబుతాం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు గూడెం వాసి గాదే సంపత్ ప్రమాదవశాత్తు కాలు విరగడంతో వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి. మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి. జిల్లా మైనారిటీ సెల్ కార్యదర్శి ఎండి రసూల్. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలామందల శ్రీనివాస్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రసమల యాకయ్య. టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాలేపు నాగరాజు. టౌన్ కార్యదర్శి సూర శ్రీను. మండల కాంగ్రెస్ నాయకులు పేరాల సురేందర్. షాజహాన్ తంగళ్ళపల్లి కృష్ణ. మటన్ కుమార్. ఎలమందల సమ్మయ్య.కుంచపు సాంబయ్య.వంకుడోత్ సోమన్న. రవివర్మ.



బెజ్జం మధుకర్. రాంప్రసాద్. కురింద కళ్యాణ్. హుస్సేన్. మండల కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## మే 14న మిస్ వరల్డ్ టీం రాక...

**రామప్పలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.**
**సమన్వయంతో విజయవంతం చేయాలి.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను విజిట్ చేయడానికి మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతున్నదని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావులతో కలిసి రామప్పలో ఏర్పాట్ల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 14 వ తేదీన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన పోటీ మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్న నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుండి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుండి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుండి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డు, ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి రోడ్డు మరమ్మత్తు పనులను ఈనెల 30వ తారీకు వరకు పూర్తి చేయాలని ఆదేశించారు.పాలంపేట లోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ చేసి సుందరికరించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. హరిత కాటేజ్ లను పెయింటింగ్ తో సుందరికరించాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు.సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు



సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలు వాట్స్ అప్ గ్రూప్లో పోస్ట్ చేయాలని త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలని, సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ అధికారులు, జిల్లా అధికారులు, వెంకటాపూర్ మండలాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేదల ఇల్లు కూల్చొద్దు...

**- అర్హులైన పేదలకు స్థలాలు కేటాయించి,ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేయాలి.**
**- కలెక్టర్కు సిపిఎం ప్రతినిధి బృందం వినతి.**
**- సానుకూలంగా స్పందించిన కలెక్టర్.**

మహబూబా బాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15,( నిజం న్యూస్)సిపిఎం ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసెలను కూల్చోద్దని, పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కోరుతూ, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్ కి సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం సుర్ణపు సోమయ్య, గుణగంటి రాజన్న, ఆకుల రాజులు మంగళవారం కలసి వినతి పత్రాన్ని అందజేశారు.గత రెండు సంవత్సరాల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో ఇల్లు లేని పేదలందరూ కలెక్టర్ ఆఫీస్ వెనకాల ప్రభుత్వ భూములో ఇండ్లువేసుకొనిజీవిస్తున్నారని.,వాస్తవంగా ఈ భూమిని కొంతమంది రియాల్టర్లు ఆక్రమించుకొని అమ్ముకోవడం కోసం ప్రయత్నం చేస్తుంటే సిపిఎం పేదలను సమీకరించి గుడిసెలు వేయించిందని అది గ్రహించిన ప్రభుత్వం దానిని సర్వే చేసి ఇది ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టిందని తెలిపారు. అట్టి భూమిని రెవెన్యూ పోలీస్ మున్సిపల్ ఇతర సిబ్బందితో గతంలో 21సార్లు కూల్చారని దానితో పేదలు ఎంతో నష్టపోయారని వాపోయారు. ఈ విషయం గురించి గతంలో నాలుగు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి సిపిఎం రాష్ట్ర నాయకత్వం తీసుకొని వెళ్లిందని వారు



సానుకూలంగా స్పందించి పేదలకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అయినప్పటికీ మళ్లీ మంగళవారం ఉదయం నాలుగు గంటల నుండి పెద్ద ఎత్తున పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది మోహరించి పేదల గుడిసెలను కూల్చివేయడం కోసం ప్రయత్నం చేస్తున్నారని వాటిని వెంటనే నిలుపుదల చేసి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరితే, పేదలను గుర్తించి వారికి ఇంటి స్థలం కేటాయిస్తామని అలాగే సంబంధిత ఆర్డిఓ తో తక్షణం మాట్లాడి కూల్చివేతలను నిలుపుదల చేస్తానని కలెక్టర్ సిపిఎం బృందానికి హామీని ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్కు సిపిఎం ప్రతినిధి వర్గం ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమ%శీ% సమీక్ష





**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రవి రాథోడ్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్.15, (నిజం న్యూస్)మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రాష్ట్రీయ బాల స్వస్త కార్యక్రమం డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్స్ సెంటర్ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సంబంధిత అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, పుట్టిన దగ్గర నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరికీ అంగన్వాడి సెంటర్లో ఉన్న పిల్లలందరికీ కంటి పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఎర్లీ ఎంటర్వెన్షన్ సెంటర్లో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో రెఫర్ చేసిన కేసులను, ఈ సెంటర్లో ఫిజియోథెరపీ, మానసికంగా ఉన్నవారికి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని దీనిని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఇమ్యూనిజేషన్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ కుమార్, ఎన్ హెచ్ ఎం డి పి ఎం నీలోహన, డీడియం సౌమిత్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటుకు వినతి

**- స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్.**
**- ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానని హామీ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15,( నిజం న్యూస్)ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులుబరువు తగ్గడం ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామ దినచర్యలు, ఒత్తిడి తగ్గించే పద్ధతులు మరిన్ని అంశాలపై తరగతులు నిర్వహిస్తూ చక్కని ఆరోగ్యాన్ని అందించే వెల్నెస్ సెంటర్ను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులుఆరోగ్యాభిలాషులు మొదలైనవారి సౌకర్యార్థం జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ అవసరం ఉన్నది. ఇలాంటి కేంద్రం ఇక్కడ లేనందున తమ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి, హనుమకొండ కు వెళ్లవలసి వస్తుంది, ఈ కారణంగా వారు తీవ్ర వ్యయ ప్రయాసలకు గురికావాల్సి వస్తున్నదని, సదుపాయాన్ని ఉపయోగించుకోవాలంటే తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ వెల్నెస్ సెంటర్లను ఆశ్రయించడం వలన ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురవ్వాల్సి వస్తుందని , కనుక మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు , సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు




తెలియపరచి, ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్డ్, పాత్రికేయుల కుటుంబాల ఆరోగ్యాలను కాపాడుడానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు అందించిన వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ వెంటనే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో వెల్నెస్ కేంద్రం ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించి, ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కాంట్రీబ్యూటరి పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కే ముబీన్ అహ్మద్, మున్సిపల్ ఎంప్లాయిస్ జేఏసీ కమిటీ నాయకులు సింగు రమేష్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రఫిక్, మున్సిపల్ ఎంప్లాయిస్ ప్రతినిధి భారత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం అరబోస్తే కఠిన చర్యలు

**- తహశీల్దార్ కోమి.**

వేలేరు ఏప్రిల్ 15(నిజం న్యూస్ )హన్మకొండ జిల్లా వేలేరు మండలంలోని వివిధగ్రామాలకు చెందిన రైతులు తాము పండించిన యాసంగ్ ధాన్యాన్ని రోడ్లమీద ఆరబోయకూడదని తహశీల్దార్ హెచ్ కోమి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టించిన ధాన్యాన్ని తమతమ పోలాల వద్దనే ఆరబోనుకోవాలని కోరారు, పండించిన ధాన్నాన్ని రోడ్లపై అరబోయడం వలన ప్రయాణీకులకు ఇబ్బందులు ఎదురయ్యేయ అవకాశం ఉండడమేకాకుండా ప్రమాదాలకు గురైన వారితో మీకు ఇబ్బందులు తలెత్తకూడదనే విషయాన్ని తెలియజేస్తూ వివిధ గ్రామపంచాయితీ కార్యదర్శులు తమగ్రామాలలోని రోడ్లపై



ధాన్యం ఆరబోయడం వలన జరిగేయప్రమాదాల గూర్చి రోడ్లపై ధాన్యం ఆరబోసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలుతీసుకోబడును అని దండోర వేయించాలని కోరారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరోభారీ వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కీ బి ఆర్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు వినతి పత్రం అందజేశారుఈ సందర్భంగాములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూములుగు జిల్లా మంగపేట మండలం ఏటురునాగారం మండల పరిధిలో కురిసిన భారీ వడగండ్ల వర్షానికి, ఈదురు గాలులకు సుమారు 3.000 ఎకరాలు వరి పంట కింద పడిపోయి వడ్లు రాలిపోయి నష్టపోయినట్టు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కి విన్నవించారు. రైతులు కౌలు రైతులు పట్టా లేని రైతులు భూమి ఎక్కువ ఉండి పట్టాలో తక్కువ ఉన్న రైతులు కూడా ఉన్నారని ఫీల్డ్ లో చూసి వారికి కూడా నష్ట పరిహారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి . కాకులమర్రి ప్రదీప్ రావు. పొరిక గోవిందు నాయకు,



మల్క రమేష్ , తక్కెళ్ళపెల్లి మోహన్, రైతులు ఎస్.కె. అసైన్, జాడి భోజరావు, కొండగుర్ల ముత్తయ్య, కాళ్ల రామకృష్ణ.దాసరి బుజ్జన్న, కొప్పుల వెంకట్రావు, జాడి సమ్మయ్య, ఎండి అబ్బార్, ఎండి, ముస్తఫా, ఎస్.కె ఖలీల్, కటుకూరి రాఖి, తదితరులు పాల్గొనడం జరిగింది

# డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకు గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక

**- సేవా కార్యక్రమాల పట్ల విశేష కృషికి గుర్తింపు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌కు చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు గౌరవ డాక్టరేట్‌కు ఎంపికయ్యారు. జర్నలిజం, సామాజిక సేవ, మానవతా దృక్పథం, యువత అభివృద్ధి రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ గౌరవం లభించింది.ఈ అవార్డును ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారి తరఫున, ఏసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ అందజేస్తోంది. అకాడమీ చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ చేతుల మీదుగా, నాంపల్లి తెలుగు యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 17, 2025 (గురువారం)న ఈ గౌరవ డాక్టరేట్ అందజేయనున్నారు.వెంకన్న బాబు జర్నలిజం రంగంలో సుదీర్ఘ అనుభవంతో పాటు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, వినియోగదారుల హక్కుల సంస్థ, మానవహక్కుల సంఘం, లయన్స్ క్లబ్ వంటి అనేక స్వచ్ఛంద సంస్థల ద్వారా సమాజానికి సేవలందిస్తున్నారు. ముఖ్యంగా వైద్య సేవలు అందుబాటులో లేని



ప్రాంతాల్లో, పేదలకు ఆరోగ్య సేవలందించడంలో ఆయన నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకన్న బాబు స్పందిస్తూ... ఈ గౌరవం నాకు ఆనందం కలిగిస్తోంది. ఇది నా బాధ్యతను మరింత పెంచింది. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో నా వంతు కృషిని మరింతగా కొనసాగిస్తాను" అని తెలిపారు.

# ఏటూరు నాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో సిగ్నేచర్ డే కార్యక్రమం...





ఏటూరునాగారం(ములుగు) ఏప్రిల్15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో :స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం యందు తేదీ: 15.04.2025 నాడు తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు సిగ్నేచర్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించు కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా,బి. రేణుక ని మరియు అధ్యాపక బృందాన్ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతు కళాశాల స్థాయిలో విద్యార్థులు నిర్వహించుకునే ఒక చక్కని వేడుకని విద్యార్థులు కాలేజీ వదిలి వెళ్ళిన తర్వాత మంచి స్థాయిలో స్థిరపడిన తర్వాత గుర్తుకు వచ్చే మధుర జ్ఞాపకం అని "భవిష్యత్తులో మీ సిగ్నేచర్ ఒక ఆటోగ్రాఫ్" గా మారాలని అన్నారు. అనంతరం తృతీయ సంవత్సరం విద్యార్థులు టీషర్ట్ లు ధరించి అధ్యాపకుల సంతకంతీసుకున్నారు.విద్యార్థులు ఒకరి టీ షర్టుపై ఒకరు సంతకం చేసుకుని అధ్యాపకుల చేత దీవెనలను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ సిహెచ్ వెంకటయ్య, జ్యోతి, ఉమెన్ ఎన్విరాన్మెంట్ సెల్ కన్వీనర్. కనీస్ ఫాతిమా, సంపత్, మున్ని, జీవవేణి, రాజశేఖర్, సుమలత, భావన, అభిలాష్, భాస్కర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వనపర్తి లో భారీ వర్షానికి తడిసిన వరి ధాన్యం..





**- వనపర్తి మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యం,**
**- వర్షానికి ఇబ్బందుల పాలైన రైతులు**
**- తడిసిన వరి ధాన్యాన్ని చూపుతున్న రైతులు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లాలోని చిట్యాల దగ్గర మార్కెట్ యార్డ్ నందు నేడు కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం తడిసి ముద్దయింది. చిట్యాల పడమటి తండా కు చెందిన అనిత అనే మహిళ రైతు ప్రభుత్వం ముందే చర్యలు తీసుకుంటే రైతులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేది అని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తుంది. వివిధ గ్రామాల నుండి వరి ధాన్యాన్ని తీసుకువచ్చిన రైతులను ఆదుకోవాలని వారికి సహాయ సహకారం అందించాలని ఆ తడిసిన ధాన్యాన్ని కొనే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరడం జరిగింది.

# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన డా.ప్రణీత్ కుమార్

ఏటూరు నాగారం (ములుగు) ఏప్రిల్15 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఏటూరునాగారం మండలము కొండాయి గ్రామపంచాయతీలో వైద్యాధికారిగా డాక్టర్ ప్రణీత్ కుమార్ వైద్య వృత్తిని కొనసాగిస్తూ, సంగీతంలో పట్టు ఉండడంతో పోటీలో పాల్గొన్నారు.డా. హెచ్.ప్రణీత్ కుమార్ సంగీత పోటీల్లో కీబోర్డ్ ప్లే చేయడంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు.డిసెంబర్ 1న హలేల్ మ్యూజిక్ నిర్వహించినస్కూల్ ఆన్ లైన్ సంగీత పోటీల్లో డా. హెచ్.ప్రణీత్ కుమార్ పాల్గొన్నారు.ప్రపంచ స్థాయిలో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో అతను గిన్నిస్ వరల్డ్ రికార్డులో స్థానం సంపాదించుకున్నారు.ఈ మేరకు గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధ ఆనంద్ రాజేంద్రన్ చేతుల మీదగా సర్టిఫికెట్ మరియు గోల్డ్ మెడల్ అందుకున్నారు.



# భూభారతి చట్టం పై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశాలు జారి






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో కలెక్టరేట్ సూపరింటెండెంట్ లతో భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన కల్పించడం పై సమీక్ష నిర్వహించారు.భూ భారతి చట్టం- 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఏప్రిల్, 17 నుండి మండలాల వారీగా రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టం పై అవగాహన, అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు.ధరణి స్థానంలో వచ్చిన భూ భారతి చట్టం- 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అయితే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు సంబంధిత భూమి సర్వే చేసే మ్యాప్ తయారు చేయడం జరుగుతుంది. తహసిల్దార్ ద్వారా భూ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ చేస్తారని తద్వారా నెలల తరబడి మ్యుటేషన్ కొరకు తిరగటం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవడం ఉండదన్నారు. అదేవిధంగా ప్రతి రిజిస్ట్రేషన్ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకంలో హద్దులతో కూడిన చిత్రపటం ఉ ంటుందని, భూదాన్ యూనిక్ గుర్తింపు నెంబరు కేటాయించడం జరుగుతుందన్నారు.ఇప్పటికే ధరణిలో పెండింగ్ ఉన్న ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చట్టంలో వెసులుబాటు కల్పించారని తెలియజేశారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉంటుంది. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూ సమస్యల పరిష్కారానికి రెండెంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుంది. రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలి జన్మదిన వేడుకలు

తంగళ్లపల్లి, ఏప్రిల్15, (నిజం చెపుతాం)తంగళ్లపల్లి మండలం మండేపల్లి అనాథ వృద్ధాశ్రమంలో బిజెపి జిల్లా మహిళా ఉ పాధక్ష్యురాలు ఆసాని లావణ్య రామలింగారెడ్డి తన పుట్టిన రోజు సంధర్భంగా, కెక్ కట్ చేసి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి తన జన్మదిన వేడుకలను వృద్ధులతో కలిసి ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు, రెడ్డిబోయిన గోపి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రాగుల రాజిరెడ్డి, పల్లం అన్నపూర్ణ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు, పండుగ మాధవి. జిల్లా ఉపాధ్యక్షురాలు, తంగళ్లపల్లి మండల అధ్యక్షురాలు కోడం భవిత, వేముల వైశాలి సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు, పూర్ణిమ ఎల్లారెడ్డి మండల అధ్యక్షురాలు, సుద్దల జయ బొప్పా స్రవంతి, కొండనపేట ఎల్లవ్వ, జయశ్రీ, అస్సాని ప్రవీణ,



దుమాల శ్రీకాంత్, రాజేష్, సుధాకర్, నరేష్ చిందం, వంశీ, శ్రీనివాస్, యాదగిరి, శ్రీధర్ లు పాల్గొన్నారు.

# బైరాపూర్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రారంభం - కాంగ్రెస్ నాయకులు తలారి నరసింహ...

వెల్దండ( నిజం చెపుతాం) ఏప్రిల్ 15: వెల్దండ మండలం బైరాపురం గ్రామంలో మంగళవారం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు కాంగ్రెస్ నాయకులు తలారి నరసింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 10 లక్షల రూపాయలు మంజూరు ద్వారా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఇదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి బైరాపురం గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ



కార్యక్రమంలో శీను నాయక్, చెన్నయ్య, మాజీ వార్డు సభ్యులు ఎల్లమ్మ, అంజమ్మ, పెద్ద జంగయ్య, అంజయ్య, బాల్ నరసింహ, శేఖర్, జంగమ్మ, లక్ష్మమ్మ, గిరి, విష్ణు, సత్తయ్య, మణిపాల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీయూడబ్ల్యూజే ,ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు లస్సీ మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)ఏప్రియల్:15చిలకలూరిపేట : స్థానిక కళా మందిర సెంటర్ లో ఉన్న గాంధీ పార్క్ ఆవరణలోడివిజన్ 2 శానిటేషన్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులకు ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మంగళవారం నాడు లస్సీ మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అడపా అశోక్, శానిటరీ ఇనస్పెక్టర్ సునీత లు పారిశు ధ్య కార్మికులకు లస్సీ,మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు.రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు గారి పిలుపు మేరకే లస్సి పంపిణీఈ సందర్భంగా అడపా అశోక్ మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు గారి మేరకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవ కార్యక్రమలలో భాగంగా , పట్టణాలను శుభ్రంగా ఉంచడానికి నిరంతరం కృషి చేసే ,పారిశుధ్య
ర్మికులుసమాజానికిఒకవెలకట్టలేనిసేవలనుఅందిస్తున్నారు.పారిశు ధ్య కార్మికులు రోజూ ఉదయం నుండి సాయంత్రం వరకు బయట పని చేస్తారు.వేసవిలో వారి పని మరింత కష్టసాధ్యం అవుతుంది.అందువల్ల, వారికి చల్లని లస్సీ ప్యాకెట్లను పంపిణీ చేయడం ద్వారా వారిని తగునీటితోపాటు,చల్లదనంఅందించడంసాధ్యమవుతుందనీ,పారిశు ధ్య కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం సామాజిక బాధ్యతను గుర్తించడానికీ, వారి కష్టాలను కాస్త ఊరట కలిగించేందుకు, ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగిందని ఈ పంపిణీ ద్వారా పారిశుధ్య కార్మికులకు వేసవిలో చల్లదనం, ఆశ్రయం లభించడమే కాకుండా, వారి పనితీరులో మరింత ప్రోత్సాహం లభిస్తుంది అంతేకాకుండాపారిశుధ్య కార్మికులకు వేసవిలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం ద్వారా వారు డీహైడ్రేషన్ మరియు వేడి సంబంధిత వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యం మెరుగుపరచడానికి కూడా సహాయపడుతుందినీ ఆయన తెలిపారు.తోట మల్లికార్జునరావు మాట్లాడుతూ తోట మల్లి కార్జున్ రావు మాట్లాడుతూవేసవిలో పారిశుధ్య కార్మికులకు లస్సి పంపిణీ చేయడం ద్వారా వారిని రక్షించడానికి ఇది ఒక చిన్న ప్రయత్నం ఈ పంపిణీ వారి ఆరోగ్యాన్ని కాపాడటానికి దోహదపడుతుందనీ,సమాజం పారిశుధ్య కార్మికులకు సహాయం చేయడం మరియు వారి పనిని గౌరవించడం చాలా ముఖ్యం వారిని గౌరవించడం ద్వారా వారు మరింత ఉత్సాహంగా పని చేస్తారనీ పేర్కొన్నారు.

# మిషన్ మధుమేహ,వందరోజుల టిబీ సర్వే కార్యక్రమం విజయవంతం





**- వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అద్భుతంగా పనిచేశారు**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 15 (నిజం చెపుతాం మంగళవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మిషన్ మధుమేహ, వందరోజుల టిబి సర్వే కార్యక్రమాలు విజయవంతం చేయడంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అద్భుతంగా పనిచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య శాఖకు అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన ఏఎన్ఎం లకి, స్టాఫ్ నర్స్ లకి, ఆశా వర్కర్స్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వారు చేసిన కృషి చాలా గర్వపడే విషయమని కొనియాడారు. జిల్లాలో 30 ఏళ్లు పైబడిన వారికి 3,09,643 మందికి మిషన్ మధుమేహ లో భాగంగా పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో 19500 మందికి డయాబెటిస్ ఉన్నట్లు గుర్తించినట్లు, వారిలో 3,000 మంది కొత్తగా డయాబెటిస్ బారిన పడిన వారు ఉన్నారని గుర్తించడం జరిగిందన్నారు. డయాబెటిస్ గుర్తించిన వారందరికీ మందులతో పాటు, జీవనశైలిలో మార్పులను సూచించడం జరిగిందని చెప్పారు. దాదాపు 60 రోజులపాటు 883 మంది వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. దీంతోపాటు 100 రోజుల టీబీ సర్వే ను కూడా విజయవంతం చేశారని చెప్పారు. జిల్లావ్యాప్తంగా కొత్త గా 753 టీబీ కేసులను గుర్తించినట్లు తెలిపారు. వందరోజుల టీబీ సర్వే కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానం సాధించిందని, అది సిబ్బంది కృషి వల్లనే సాధ్యమైందని చెప్పారు. మిషన్ మధుమేహలో భాగంగా డయాబెటిస్ బారిన పడినవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన జీవన విధానాలపై వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో విడుదల చేసిన పోస్టర్ను విస్తృతంగా అందరికీ అందజేయాలన్నారు.కేవలం ప్రజలకు మాత్రమే జీవనశైలి పై సూచనలు చేయకుండా, వైద్య శాఖ సిబ్బంది కూడా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా గత ఆరు నెలల్లో వైద్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల్లో అత్యుత్తమంగా పనిచేసిన వారికి అవార్డులు ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మిషన్ మధుమేహ కార్యక్రమంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాసులు, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్ అబ్దుల్ వాసే, ఎన్సిడి ప్రోగ్రాం అధికారి రామచంద్రరావు, టీబీ సర్వే ప్రోగ్రామ్ అధికారి సాయినాథ్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికుల వేతనాల వ్యధ..

జనగాం జిల్లా ఏప్రిల్ 15( నిజాం చెపుతా%శీ%):పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు ఇవ్వాలని టిడిపి డిమాండ్ జేరుపోతుల కుమార్ టీడీపీ నాయకులు చేశారు.జనగామ మున్సిపల్ లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల మొదటి రోజు వేతనాలు ఇవ్వాలని. వేతనాలు సరైన సమయంలో ఇవ్వని ఎడల వారి కుటుంబాల అవసరాలకు అప్పులు తీసుకోవడం వేతనాలు సరైన సమయంలో పడకపోవడం వలన ఈ ఏం ఐ ల విషయంలో కట్టలేక ఇబ్బంది పడడం. బ్యాంకులలో సిబిల్ ప్రాబ్లం చూపియడం భవిష్యత్తులో పిల్లల చదువుల విషయంలో అమ్మాయిల పెళ్లిళ్ల విషయం లోన్ కొరకు బ్యాంకర్స్ దగ్గరికి వెళ్తే లోన్ ఇవ్వడానికి సిబిల్ ప్రాబ్లం ఉండడం వల్ల బ్యాంకర్స్ భవిష్యత్తులో లోను ఇచ్చే పరిస్థితి ఉండదు చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందికాబట్టి కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించాలని ఈ సి ఐ ఈ పి ఫ్ పండ్స్ కూడా వేతనాలతో ప్రతినెల చెల్లించాలని మానవత దృక్పథంతో వేతనాల సమస్యలు



పరిష్కరించి న్యాయం చేయాలని కోరుతూ. జనగాం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో మన్సూర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.కార్యక్రమంలో తాటికాయల. కొమురయ్య పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ( నిజం చెపుతాం)రైతులకు అన్నివిధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉండి వారి సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నదని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్. సదా శివారెడ్డిఅన్నారు.మంగళవారం నారాయణపేట మండలం అపిరెడ్డిపల్లి,కోటకొండ గ్రామాల్లో రబీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం రైతు సంక్షేమం కోసం కట్టుబడి ఉందని అన్నారు. రైతులకు 2లక్షల రుణమా ఫీ చేసిందనీ,రైతు బందు వేసిందన్నారు.ఖరీఫ్ లో మద్దతు ధరకు వరీదాన్యం కొని క్విం టాలుకు 5వందల బోనస్ ఇచ్చిందని అన్నారు.ఈ రబీలో ప్రభుత్వమే వరీ దాన్యం కొనుగోలు చేస్తుందని అన్నా రు.ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యాన్ని2320 కి క్వింటాలు, సాధారణ గ్రేడ్ కు 2,300 కి కొనడం జరుగుతుందనీ తెలిపా రు.ఈ సారి గతం కన్నా ఎక్కు వ ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శరణప్ప,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గవినొల్ల గోవర్ధన్ రెడ్డి, హనుమంతు,గ్రామ నాయకులు శుభాన్ రెడ్డి,విశ్వనాథ్,ప్రశాంత్,స రాజు, రాంచందర్ ,అశోక్ రెడ్డి, అలాగే కొటకొండలో జరిగిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ లక్ష్మీ,ప్రత్యేక అధికారి రాములు, ఏ పి ఎం గోపాల్,సిసి లు విజయ,నర్సింహులు,వి ఏఒ.భిమేష్,రాజేశ్వరి,భారతమ్మ,అనిత,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరామర్శించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం( నిజం న్యూస్) ఏప్రిల్ 15నిజం సాగర్ మండలంలో నర్సింగ్ రావు పల్లి కి చెందిన మత్త మాల అంజయ్య గారి తండ్రి అయినట్టి నిరుడి గంగారం ఆయనకు ముగ్గురు కుమారులు ఉండగా చిన్నయిన అంజయ్య అనే వ్యక్తి 10 సంవత్సరాల క్రితం మాగి గ్రామం నుండి నర్సింగ్ రావు పల్లి కి ఇల్లరికం వచ్చినందున మాగిలో వల అన్న పెద్దన్న నిరుడి చిన్న గంగారం నిరుడు కిష్టయ్య వీరిద్దరూ వద్దనె ఉండె వారు నాన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా సోమవారం రోజున మాగి గ్రామంలో నిరుడు గంగారం మృతి చెందాడు మంగళవారం తెలుసుకున్న నర్సింగ్ రావు పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాగి గ్రామానికి వచ్చి అంజయ్యను పరామర్శించాడు ధైర్యంగా ఉండమని చెప్పాడు మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుబ్బురి నారాయణ కురుమ మల్లయ్య పరామర్శించారు



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి

**- ఇందిరమ్మ ఇండ్ల అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలి. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 15 ( నిజం చెపుతాం)అర్హత కలిగిన వారికి ఖచ్చితంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నియోజక వర్గానికి ఓ ప్రత్యేక అధికారినీ నియమించడం జరుగుతుందని, ఆ ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో అర్హుల ఎంపిక పారదర్శకంగా చేయాలనీ ,అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు వచ్చేటట్లు చూడాలన్నారు. నియోజకవర్గానికి కేటాయించిన 3500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ వచ్చేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆమె తెలిపారు.అనంతరం భూ భారతి పై అధికారులతో కలెక్టర్ చర్చించారు. యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను



ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆర్. డి. ఓ. రాంచందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్: గ్యాస్ ఏజెన్సీ సమీపంలో అగ్నిప్రమాదం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (నిజం చెపుతాం):- పట్టణంలోని ప్రగతినగర్ లో మంగళవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం జరిగింది. గ్యాస్ ఏజెన్సీ సమీపంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరిన సిబ్బంది మంటలను అదుపు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు నిప్పుపెట్టినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఫైర్స్టేషన్ ఆఫీసర్ నర్సింగ్రావు, లీడింగ్ ఫైర్ ఫైటర్ ఏసురత్నం, సిబ్బంది ఉన్నారు.

# వరల్డ్ పోటీలను రద్దు చేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (నిజం చెపుతాం):- తెలంగాణలో జరిగే 72వ వరల్డ్ పోటీలను రద్దు చేయాలని అన్ని వామపక్ష మహిళా సంఘాలు, యువజన, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని కోటగల్లిలో ఉన్న ఎన్ఆర్ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్లో మిస్ వరల్డ్ పోటీలు నిర్వహించడం అంటే మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమేనని పీ.ఓ. డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు గోదావరి అన్నారు. బహుళ జాతి కంపెనీలకు, రాజకీయ నాయకులకు స్త్రీ ఒక అంగడి సరుకుగా మారిందన్నారు.

# నిజామాబాద్ లో ఇద్దరికి జైలు శిక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 15 (నిజం చెపుతాం):- నిజామాబాద్లో డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన ఇద్దరికీ జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ తీర్పు ఇచ్చినట్లు 1 టౌన్ ఎస్.ఎచ్.ఓ రఘుపతి తెలిపారు. ఇటీవల 1 టౌన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా సయ్యద్ ఫిరోజ్, ఎలిగంటి యాదగిరి పట్టుపడ్డారు. వారిని మంగళవారం కోర్టులో హాజరుపర్చగా ఒక్కొక్కరికి రెండు రోజులు జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పునిచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 (నిజం చెపుతాం) ఏప్రిల్ 20 వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక ను కుటుంబ సభ్యులతో కలిసి అందజేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో నల్గొండ ఎంపీ రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సభకు భద్రాద్రి పట్టణం నుండి అధిక సంఖ్యలో కదలాలి

**- పట్టణంలో ప్రతి వార్డులో 27న గులాబీ జెండా ఎత్తాలి...**

**మండల పార్టీ అనుబంధ రంగాల సమావేశంలో రావులపల్లి...**

భద్రాచలం 15 (నిజం చెబుతాం న్యూస) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:25 సంవత్సరాల రజతోత్సవ బహిరంగ సభ వరంగల్ జరుగుతుందని పట్టణం నుండి వరంగల్ కు అధిక సంఖ్యలో శ్రేణులు కదలి రావాలనిబిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్మంగళవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో మండల పార్టీ అనుబంధ రంగాల కమిటీల సమావేశం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ అధ్యక్షతన జరిగింది సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ 27వ తేదీన భద్రాచలం పట్టణంలోని అన్ని వార్డులలో కార్యకర్తలు గులాబీ జెండా ఎత్తి వరంగల్ కు బయలుదేరారని.తెలంగాణ తెచ్చిన పార్టీ తెలంగాణ అభివృద్ధి చేసిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు.అనంతరం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ.చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో వరంగల్ సభ జరగబోతుందని.గులాబీ కార్యకర్తలకు ఇదిఒకపండుగవాతావరణంలో.తెలంగాణ ప్రజల



సొంత పార్టీ సభకు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, మండల పార్టీ నాయకులుకాపుల,సూరిబాబు,మోరాల డానియల్ ప్రదీప్, గుంజ ఏడుకొండలు,అయినాల రామకృష్ణ,బద్ది బాబి, మోహన్ రావు, రావూరి రవి కిరణ్,జక్కం గోపి, ఇమంది నాగేశ్వరరావు, పసుపులేటి రమేష్, మహిళా నాయకులు పూజల లక్ష్మీ, ఏలూరి ప్రియాంక, తెల్లం రాణి, సలోమి తదితరులు ఉన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి,శంకర్రావును అభినందించిన ఎమ్మెల్యే

భద్రాచలం ఏప్రిల్ 15 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి,ఖమ్మం జిల్లాలో జరిగిన ఉమ్మడి ఖమ్మం జిల్లాల స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మాస్టర్ టీం ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకుంది. కాగా భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ లో కోచ్ జివి రామిరెడ్డి దగ్గర శిక్షణ తీసుకున్న 72 సంవత్సరాల డివి శంకర్రావు, గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకుని కూడా వైద్యుల పర్యవేక్షణ లో మాస్టర్ 4 విభాగంలో 83 కేటగిరీలో 60 కేజీల బరువెత్తి బంగారు పతకం సాధించిన డివి శంకర్రావును భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ భద్రాచలం శాసనసభ పరిధిలోకి వచ్చే ప్రజలు అందరూ బైపాస్ సర్జరీ అయినా కానీ గోల్డ్ మెడల్ కొట్టిన డీవీ శంకర్రావు,ని ఆదర్శంగా తీసుకుని, తమకు అనారోగ్య సమస్యలు వున్నాయి అని చెప్పి వైద్యుల పర్యవేక్షణ లో రోజూ చేసే వ్యాయామానికి దూరంగా ఉండి మరింత అనారోగ్యం కు గురికావొద్దని తెలిపారు.బైపాస్ చేయించుకున్న వ్యక్తితో గోల్డ్ మెడల్ కొట్టించిన జిమ్ కోచ్,జివి రామిరెడ్డిని మరియు అసోసియేషన్ సభ్యులను కూడా అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా.శివరామకృష్ణ ప్రసాద్,ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోదెం వంశీ, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 ( నిజం చెపుతాం)ఉప్పల్ నియోజకవర్గంలోని చిలుక నగర్ డివిజన్ నందు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులుగా,చిలకనగర్ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు గా, మెడికల్ రంగంలో సేవకుగాను గతంలో డాక్టరేట్ అందుకోగా ఈరోజు తన సేవను గుర్తించి, అల్లి బిల్లి మహేందర్ కు జాతీయ మాల మహానాడు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా నియమిస్తూ జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పల నరసింగరావు ల చేతుల మీదుగా నియామక పత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ ,పూలే , ఆశయాలతో ముందుకెళ్తానని అన్నారు. మరియు తెలంగాణ అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కొంగరి రామచంద్రం, జరుక సుదర్శన్, అల్లూరి తామస్ ,రాజు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యులు షెడ్యూల్




కులాల సేవా సంఘం అధ్యక్షులు కొండ్ర రాములు పడిగం రాంనర్సయ్య దేవుళ్ళ పురుషోత్తం ,పొడిసెట్టి, కృష్ణ ఆంజనేయులు ,సుందర్ ,శ్రీనివాస్, రవి ,మంచినీళ్ల శ్రీనివాస్ ,కనకరాజు, అనిల్ హరీష్ అభినందనలు తెలుపుతూ ముందు ముందు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని అన్నారు

# పోలీసుల సంక్షేమ సంఘం సమన్వయంతోనే నేరాలను అరికట్టవచ్చు,అడ్మిన్ ఎస్ఐ కోటేశ్వరరావు

**- పోలీసులు కాలనీ సంక్షేమ సంఘం ఇంటరాక్షన్ సమావేశం**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 ( నిజం చెపుతాంక ) చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ కాలనీలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలాజీ ఎంక్లేవ్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కాలనీ పోలీసుల మధ్య సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి అభ్యర్థన మేరకు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పోలీస్ సిబ్బంది కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీలో జరుగుతున్న సైకిళ్ల, పెట్రోల్, దొంగతనాలకు, మందుబాబుల ఆగడాలకు పార్కులలో గంజాయి సేవించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న విషయంపై సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.మీటింగ్లో కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వారి సభ్యులు పోలీసు వారికి పెట్రోలింగ్ సరిగ్గా చేయుట లేదు అని కాలనీలలో సైకిల్ దొంగతనాలు పెట్రోల్ దొంగలించడం కన్స్ట్రక్షన్ సైట్ ల వద్ద స్టీల్ ఎత్తుకెళ్లడం లాంటివి జరుగుతున్నాయని వాటిని వెంటనే అరికట్టే విషయంలో అన్ని చర్యలు చేపట్టాలని, గతంలో జరిగిన విధంగా పెట్రోలింగ్ విధానాన్ని తరచుగా ఏర్పాటు చేసి అరికట్టాలని పోలీస్ సిబ్బందిని కోరడం జరిగింది. కార్యక్రమానికి వచ్చిన ఉప్పల్ పోలీస్ స్టేషన్ అడ్మిన్ ఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ కచ్చితంగా పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని దొంగిలించిన సైకిల్ని వెంటనే పట్టుకునే అన్ని చర్యలు చేపడతామని అదే విధంగా గంజాయిని



అరికట్టే విషయంలో మఫ్టీలలో పోలీసులు తిరుగుతూ ఉన్నారని వారి పైన కఠిన కేసులు కూడా పేడుతున్నామని తెలిపారు. 25 కాలనీల సమైక్య అధ్యక్షులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ చిన్న చిన్న దొంగతనాలు అరికట్టకపోతే అవి మునుముందు పెద్ద దొంగతనాలకు దారితీస్తాయని పోలీసులతో పాటు సంక్షేమ సంఘం సభ్యులు కూడా తమ వంతు బాధ్యతగా అనుమానిత వ్యక్తులను చూసిన వెంటనే పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని అదేవిధంగా గంజాయి సేవించే వ్యక్తులను గమనిస్తే పోలీసులకు వెంటనే సోషల్ రెస్పాన్సిబిలిటీ గా సమాచారం అందించాలని అన్నారు,కార్యక్రమంలో బాలాజీ ఎంక్లేవ్ కాలనీ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఓంకార్ సింగ్, వారి కమిటీ సభ్యులు కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, మొదలగు వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మీర్పేట్ హెచ్ బి కాలనీ శ్రీ వెంకటేశ్వర ఆలయ ట్రస్టీ బోర్డు ప్రమాణ స్వీకారం,

**- ముఖ్య అతిథిగా హాజరైన మందుముల పరమేశ్వర్ రెడ్డి,**
**- ఛైర్మన్ గా సప్పిడి జ్యోతి, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 20 ( నిజం చెపుతాంక ) మీర్పేట్ హెచ్ బి కాలనీ శ్రీ వెంకటేశ్వర ఆలయ దేవాదాయ ధర్మాదాయ ట్రస్టీ బోర్డు ఛైర్మన్, ధర్మకర్తలు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఛైర్మన్ సప్పిడి జ్యోతి, ధర్మకర్తలుగా రాయిని ఉదయ్ కుమార్ ,గుర్రాల ఎల్లమ్మ , అనిల్ కుమార్, నల్లగొండ సమ్మయ్య కూరల మల్లికార్జున్,భానూరి నవీన్ గౌడ్ , ప్రమాణ స్వీకారం



చేయించారు.ఈ కార్యక్రమం లో దేవాలయ ఈఓ వెంకట రెడ్డి ,ఇన్స్పెక్టర్ ప్రణీత్ , సీతారామ రెడ్డి,బొంతు శ్రీదేవి, సింగి రెడ్డి ధన్ పల్ రెడ్డి ,అంజి రెడ్డి , డివిజన్ అధ్యక్షులు, పోలెపాక అంజయ్య కాశెట్టి ప్రసాద్,సాయి కిరణ్ గౌడ్ భూపాల్ రెడ్డి,నాయకులు పురప్రముఖులు పాల్గొన్నారు

# శామీర్పేట కట్ట మైసమ్మ ఆలయం లో అమ్మవారి పూజ లో పాల్గొన్న బిజెపి నాయకులు ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 ( నిజం చెపుతారశామీర్పేట్ మండలం లోని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు దంగుడుల మైసయ్య నిర్వహించిన అమ్మవారి పూజలో పాల్గొని అనంతరం శామీర్పేట్ కట్టమైసమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకున్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బీజేపీ శామీర్పేట్ మండల అధ్యక్షులు కొరివి కృష్ణ, సీనియర్ నాయకులు పవన్ గౌడ్, నర్సింహులు, బిజెవైఏం జిల్లా ఉపాధ్యక్షులు బోయిని శివ,బిజెవైఏం మండల అధ్యక్షుడు శరత్ తదితరులు పాల్గొన్నారు....



# అంబేద్కర్ జయంతి పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 ( నిజం చెపుతాం) ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఆన్ లైన్ క్విజ్ లో వివిధ రాష్ట్రాల విద్యార్థులు పాల్గొనడంతో విజయవంతం కాగా నేడు వ్యాసరచన, చిత్రలేఖనం, పాటల పోటీలు జరిగాయి. సమసమాజ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీ జరిగింది. వ్యాసరచన పోటీలో జి.కళ్యాణి, ఎండి సనా, టి.నవ్యశ్రీ లు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. అంబేద్కర్ చిత్రలేఖనంలో జి.స్నేహ, జి.మాధవి ప్రథమ ద్వితీయ బహుమతులు సాధించారు. అంబేద్కర్ పాటల పోటీలలో ఎం గాత్రిని, విజయలక్ష్మి బహుమతులు సాధించారు. విజేతలకు విన్నర్స్ పబ్లికేషన్స్ నుండి డా. ప్రసన్న హరికృష్ణ సౌజన్యంతో విలువైన పోటీపరీక్షల పుస్తక బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో వక్తలు అంబేద్కర్ తత్త్వం పై ప్రసంగించగా పలువులు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ఎన్ ఎస్ ఎస్ పి ఓ జె




విశ్వనాథ్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పి.విజయ్ కుమార్ లు సమన్వయ పరచయ సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ విజేతలకు బహుమతులు అందించారు. వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, అకడమిక్ కోర్డినేటర్ కె.గీత, డా.సిహెచ్ సత్యనారాయణ, డా.జి.తిరుపతయ్య, డా.ఎస్ యమున, డా.వి.శ్రీనివాసరావు,డా.ఆర్ చంద్రసాగర్, డా.పి.వెంకటేశ్వర్లు, కె.అరుణ, పర్వీన్, జి.మమత, జి.శ్రీదేవి. భాగ్యరేఖ , షకీలా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రూ.1.86 కోట్లతో బైపాస్ రోడ్డు

**- పనులను పరిశీలించిన రజిత పరమేశ్వర్‌రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 15 (జనిజం చెపుతార)ఉప్పల్‌లో వరంగల్ జాతీయ రహదారి పై ట్రాఫిక్ సమస్య ఒత్తిడిని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్టుగా ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రూ.1.86 కోట్ల నిధులతో బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్టుగా చెప్పారు. ఉప్పల్‌లోని సాయిబాబాకాలనీ నుంచి సూర్యనగర్ కాలనీ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి కాలనీవాసులతో కలిసి పరిశీలించారు.ఉప్పల్ డివిజన్‌లోని కాలనీవాసులతో పాటు ఇతరులకు సైతం సౌకర్యంగా ఉండే విధంగా బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ పనులు పూర్తయితే మెట్రో క్యాష్ అండ్ క్యారీ నుంచి నేరుగా ఏషియన్ మాల్ వరకు రాకపోకలను సాగించవచ్చన్నారు.



ఈ కార్యక్రమం లో సాయిబాబా కాలనీ అధ్యక్షులు లెక్కల అంజి రెడ్డి ప్రధాన కార్యదర్శి సవుల్లా సురేష్,సుమన్ శర్మ ,బొమ్మాజీ రత్నం ,తుమ్మల దేవి రెడ్డి ,చంద్ర రెడ్డి ,వెంకట్ రెడ్డి ,రమణ రెడ్డి ,లక్ష్మ రెడ్డి ,బిక్షపతి గౌడ్, అంజయ్య గౌడ్ భీమయ్య ,బిక్షం రెడ్డి , నరేందర్ ,నర్సింహా ,నరేష్ గౌడ్ , ఉపేందర్ ,చింతకింది శ్రీనివాస్ ,గర్దాసు వెంకటేష్ ,నాగునాయక్ ,గణేష్ ,సురేష్ యాదవ్,జంగా రెడ్డి,ప్రమోద, సువర్ణ పీరంభి సుమలత,బాలమణి ,సిద్ధమ పాల్గొన్నారు

# డీఎస్సీ 2018 ఉపాధ్యాయులకు రెన్యుమరేషన్ చెల్లించాలి

**- బుటారి రాజు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

భద్రాచలం ఏప్రిల్ 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఫిబ్రవరి 2025 నెలలో కాంట్రాక్టు ప్రాతిపదికన నియమింపబడిన డీఎస్సీ 2008 సెకండరీ గ్రేడ్ఉపాధ్యాయులకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ మోడ్ లో ట్రెజరీ సైట్ లో ఉపాధ్యాయుడి పేరు,ఆధార్ నెంబర్, బ్యాంక్ అకౌంట్ నెంబర్ తో అనుసంధానం చేసి డ్రాయింగ్ ఆఫీసర్లు వారికి రెన్యుమరేషన్ చెల్లింపబడునట్లు చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు సంబంధిత డ్రాయింగ్ అధికారులకు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో బుటారి రాజు మాట్లాడుతూ టీపీటీఎఫ్ ప్రాతినిధ్యం వలన రాష్ట్ర విద్యాశాఖ మరియు ట్రెజరీ అధికారులు కాంట్రాక్టు ఉపాధ్యాయుల రెన్యుమరేషన్ చెల్లింపును ట్రెజరీ సైట్ లో ఎనేబుల్ చేయడం జరిగిందని, ట్రెజరీ ఫార్మ్ 58 లో బిల్ చేయాలని తెలిపారు.ప్రస్తుత పాలకులు ఎన్నికల సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలుపరచకపోవడం, సమస్యల పరిష్కారమునకు ఉద్దేశించబడిన మంత్రివర్గ ఉప సంఘం తన విధులను విస్మరించడం, గత ప్రభుత్వం విధానాలను విమర్శిస్తూ కాలయాపన చేయడం లాంటి చర్యల మూలంగా రాష్ట్రంలోని అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి ప్రకటించుకున్న పోరాట




కార్యక్రమాలను విజయవంతం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. ప్రభుత్వంలో భాగంగా ఉన్న ఉద్యోగులను ఆర్థికంగా కృంగదీస్తున్నారని, భవిష్యత్తు అవసరాలకొరకు తాము పొదుపు చేసుకొని దాచుకున్న సొమ్మును కూడా సకాలంలో చెల్లించకపోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనమని అన్నారు. అదేవిధంగా గిరిజన సంక్షేమ విద్యారంగం ఉపాధ్యాయుల సమస్యలపై కూడా కార్యచరణ రూపొందించుకొని పోరాటాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దర్శిని సంపాదకవర్గ సభ్యులు మునిగడప రామాచారి, రాష్ట్ర కౌన్సిలర్ కెచ్చల మాధవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పోలేబోయిన గంగరాజు, సనప కృష్ణబాబు, వాంకుడోత్ సరియా, బూరుగు హనుమంతు లు పాల్గొన్నారు.

# భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది**
**- అంబేద్కర్ పూర్తి పేరు భీమ్ రావురాంజీ అంబేద్కర్**

భద్రాచలం ఏప్రిల్ 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పేదల పాలిట ఆశాజ్యోతి, అభాగ్యుల పాలిట భవిష్యత్ కాంతి, అసమానతలు అనే చీకటిని చీల్చి అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగుల వేకువ తెచ్చేందుకు వచ్చిన వేగుచుక్క.కుల,మత, వర్గ , వైశ్యామ్యాలు లేని జాతి కోసం అహర్నిశలు శ్రమించిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.ప్రతి దళితుడు పుస్తకంలో ఆయనో అక్షరం. భారతజాతికి దిక్సూచిగా నిలిచి కోట్లాదిమంది బహుజనుల జాతకాలను మార్చిన మహా రచయిత.పాలనా దక్షుడు. అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకాలను రెపరెపలాడించిన ధన్యజీవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.ప్రపంచ రాజ్యాంగ చరిత్రను అన్నింటిని అవలోకించి భారతదేశానికి అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన ప్రపంచం గర్వించిన మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. తాత్వికుడు,



మహా విద్యావేత్త, అన్నింటిని మించి గొప్ప దేశభక్తుడుఅంబేద్కర్ తన పోరాటంలో అనేక మందికి బద్ధ శత్రువు అయినప్పటికీ అణగారిన హక్కుల సాధన కోసం అలుపెరగక పోరాడిన యోధుడు. చట్టసభల్లో దళితల స్వరాన్ని వినిపించిన పార్లమెంటేరియన్."నీకోసం జీవిస్తే నీలోనే జీవిస్తావు." జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు" అని చెప్పే అంబేద్కర్ ఒక వ్యక్తి మాత్రమే కాదు. అతీత శక్తి. ఒక ఉద్యమం. సామాజిక సమానత్వం కోసం ఉద్యమం కొనసాగించిన రథసారథి.ఈ కార్యక్రమంలో నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జన్నా స్వర్ణలత, యాసం. ఈశ్వరమ్మ. దాసరి బేబీ,నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల సుజాత, కొమరం సత్యవతి, నేషనల్ జాయింట్ సెక్రటరీ వేముల స్వరూప, కుంజా రమాదేవి, నేషనల్ కమిటీ మెంబర్ హేమలత,జిల్లా అధ్యక్షురాలు గైని లక్ష్మీబాయి,జిల్లా కోఆర్డినేటర్ నంద్యాల లావణ్య రేఖ, జిల్లా జనరల్ సెక్రెటరీ గైని మౌనిక, జిల్లా ఉపాధ్యక్షురాలు పెంట్యాల దీప్తి, జిల్లా జాయింట్ సెక్రటరీ దమ్మక్క, మండల అధ్యక్షురాలు పద్మక్క, నేషనల్ కో కన్వీనర్ తుష్టి లక్ష్మి, నేషనల్ సెక్రటరీ గుంజా సమ్మక్క, డివిజన్ జనరల్ సెక్రటరీ రాధా తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిలో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ టీం

. తల్లాడ ఏప్రిల్ 14 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కల్లూరు మండలం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఆ మహనీయుడు వేడుకల్లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా కన్వీనర్ నరసింహారావు ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ శీలం లక్ష్మి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ మంగతాయి ఖమ్మం జిల్లా ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ గుడిపల్లి రమాదేవి కల్లూరు మండల అధ్యక్షులు బుక్కా జ్యోతి ప్రమీల తదితరులు పాల్గొని ఈ యొక్క మహనీయుడు జయంతిని పూలమాలతో సత్కరించటం జరిగినది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత కుటుంబంలో పుట్టి దళితులు పట్ల మరియు స్త్రీలు పట్ల అంటరానితనాన్ని స్త్రీకి చదువు పట్ల రాజకీయం పట్ల హక్కుల పట్ల మగవారితో భాగంగా సమాన హక్కు కల్పించిన భారత దేశ మేధావి సంఘసంస్కర్ణకర్త ఉద్యమకారులు ప్రపంచ మేధావి డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ద్వారా జరుపుకున్నందుకు చాలా సంతోషకరంగా ఉందని తెలియజేస్తున్నాం

# త్రాగునీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు

**- సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల**

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం (నిజం చెపుతాం): జిల్లాలో త్రాగు నీటికి సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి నీరు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా వాసులకు త్రాగు నీటికి ఇబ్బంది రాకుండా ఉండేందుకు నిరంతర పర్యవేక్షణతో మిషన్ భగీరథ ఇరిగేషన్ అధికారుల సమన్వయతో మంగళవారం తుపాకుల గూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుండి అధికారులు 300 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని ఏప్రిల్ మే నెలలో త్రాగు నీటికి ఇబ్బంది తలెత్తకుండా ముందస్తు చర్యలలో భాగంగా నీటిని విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.




# సన్న బియ్యం పథకంతో పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు







**- దేశంలోనే సన్న బియ్యం ఇచ్చే రాష్ట్రంగా తెలంగాణ**

**- డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,**

**- ఎంసి చైర్మన్ బండారు నరసింహారావులి**

బోనకల్ , ఏప్రిల్ 15, నిజం చెపుతాం:సన్న బియ్యం పథకంతో పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు రావడం ప్రారంభమయ్యాయని డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తెలిపారు. మండలంలోని రాయన్నపేట గ్రామంలో మంగళవారం, చింతకాయల నారాయణ ఆంధ్ర వాణి, ఇంటిలో ఏర్పాటుచేసిన సన్న బియ్యంతో భోజనం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న అని తెలిపారు. టిఆర్ఎస్ బిజెపిలో కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మరో 10 ఏళ్ల వరకు కాంగ్రెస్ అధికారానికి తిరుగులేదని స్పష్టం చేశారు. గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల నుంచి అభినందనలు వెల్లువ పోటెత్తుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,పుచ్చకాయల వీరభద్రం,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు,మధిర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చేబ్రోలు రమా,మధిర నియోజకవర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి,మండల నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వట్టికుంట రామకృష్ణ,అనుమోలు వెంకటేష్,మాజీ సర్పంచులు భూక్య సైదా నాయక్,ములకారపు రవి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బద్రు నాయక్,మాజీ ఎంపీటీసీలు పారా వెంకట మోహన్ రావు,పిల్లలమర్రి నాగేశ్వరరావు,మధిర సీఐ డి.మధు,బోనకల్ తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి,ఆర్ఐ జే మైతిలి,జిల్లా మహిళా కాంగ్రెస్ సెక్రటరీ చిర్రా ఆదిలక్ష్మి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కొర్రమీను చేపల పెంపకంతో లక్షల్లో లాభాలు

**- కొర్రమీను చేపల పెంపకానికి మహిళలు ముందుకు రావాలి**

**- ఒక్కసారి పెట్టుబడితో నిరంతర ఆదాయం**

**- కొర్రమీను పెంపకంలో రాష్ట్రానికి జిల్లా ఆదర్శం కావాలి**

**- కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం (నిజం చెపుతాం)సిరులు పండించే కొర్రమీను చేపల పెంపకం ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్ లో జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులకు, వ్యవసాయ శాఖ ఏపీఎంలకు కొర్రమీను చేపల పెంపకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ వ్యవసాయం అన్ని సమయాల్లో కలిసి వస్తుందని గ్యారంటీ లేదని ఎందుకంటే వర్షాలు ఎక్కువ పడిన ఇబ్బందే తక్కువ పడినా కూడా ఇబ్బందే ప్రకృతి సహకరిస్తేనే అధిక దిగుబడిని పొందగలరని కానీ అకాల వర్షాల కారణంగా పంట చేతికి అందకుండా పోతుందని దీంతోపాటు ఇంట్లో ఉన్న మహిళలు మగవాళ్లు అందరూ వ్యవసాయ కూలీలు నిరంతరం కష్టపడాల్సి వస్తుందన్నారు. కాబట్టి ఒక్కసారి పెట్టుబడితో నిరంతరం ఆదాయం వచ్చే చేపల పెంపకం పైన రైతులు దృష్టి సారించాలని ఆయన తెలిపారు. ఈ చేపల పెంపకంలో కొర్రమీను మాత్రమే ఎందుకు చెప్తున్నామంటే అది ఎటువంటి వాతావరణం అయినా తట్టుకుని బురదలో అయినా బతికే చేప కాబట్టి అని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం కొరకు ఎక్కువ ప్రదేశం కూడా అవసరం లేదని ఒక పావుగుంట ప్రదేశంలో వాటర్ ట్యాంక్ నిర్మాణం ఇంకో పావు కుంట ప్రదేశంలో ఫామ్ పాండ్ నిర్మాణం సుమారు మూడున్నర రూపాయలతో చేపల పెంపకానికి అవసరమైన అన్ని వాటర్ ట్యాంక్ దానా వంటివి తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో చేప పిల్ల ఖరీదు 15 రూపాయలు కాగా 1000 చేపల పిల్లల పెంపకం చేపట్టి అందులో 100 చేప పిల్లలు చనిపోయిన 900 చేప పిల్లలు మీ చేతికి వస్తే కిలో సుమారు 300 రూపాయలకు అమ్మిన 2,70,000 రూపాయలు కేవలం 7 నెలల్లో చేతికి వస్తుందని తెలిపారు. కొర్రమీను చేపల పెంపకం యూనిట్ స్థాపన కొరకు బ్యాంకుల ద్వారా పీఎం ఈ జిపి పథకం ద్వారా 35 శాతం సబ్సిడీ వస్తుందని చేపల పెంపకానికి కావలసిన ఫామ్ పాండ్ నిర్మాణం ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా నిర్మించవచ్చని కలెక్టర్ తెలిపారు. ఈ కొర్రమీను చేపల పెంపకం ద్వారా కేవలం రెండు సంవత్సరాలలోనే పెట్టుబడి వాపసు వస్తుందని లక్షల్లో ఆదాయం చేకూరుతుందని మరి ఇతర పంటల్లోనూ ఇంత ఆదాయం రాదని అందువలన జిల్లాలోని రైతులు మహిళా సమాఖ్య సభ్యులు అధిక సంఖ్యలో కొర్రమీను చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. కొర్రమీను చేపల పెంపకంలో నాణ్యమైన దానా వాడాలని రోజుకు ఐదుసార్లు చేపలకి దాన వేయాలని ఆయన సూచించారు. ఈ దాన అనేది ఆటోమేటిక్ గా సరఫరా అయ్యే విధంగా ప్రయోగాలను శాస్త్రవేత్తలతో కలిసి నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల్ని వాటర్ ట్యాంకర్ లో నాలుగు నెలలు పెంచిన తర్వాత వాటిని నీటి కుంటలో మట్టి విశాలమైన ప్రదేశంలో పెంచడం ద్వారా పెద్ద పరిమాణంలో తయారవుతాయని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఇళ్లలో నీటిని కూరగాయల సాగుచేయవచ్చని తెలిపారు. ఈ విధంగా రైతులు సాగు చేస్తే ప్రపంచంలో అతి పెద్ద మహమ్మారి వచ్చిన కూడా రైతులకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. సాఫ్ట్ వెర్ ఉద్యోగస్థులకు దీటుగా వ్యవసాయంలో లాభాలను పొందవచ్చన్నారు. జిల్లాలోని రైతులు మహిళా సమైక్య సభ్యులు ముందడుగు వేసి కొర్రమీను చేపల పెంపకం చేపట్టి రాష్ట్రానికి చేపల పెంపకంలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ చేపల పెంపకం యూనిట్ల స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం ఆక్వా కనెట్స్ సమస్త వారు కొర్రమీను చేపల పెంపకం మార్కెటింగ్ చేపల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు మహిళలకు పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన సందేహాల నివృత్తి చేపట్టారు.అనంతరం జిల్లాలో ప్రయోగాత్మకంగా అశ్వాపురం సుజాతనగర్ లో స్థాపించి కొర్రమీను చేపల పెంపకంలో విజయం సాధించిన రైతులు దుర్గాప్రసాద్ జంపన్న వారు చేపడుతున్న చేపల పెంపకంలో వారి అనుభవాలను అందరితో పంచుకున్నారు.ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ రెడ్డి, పరిశ్రమల శాఖ మేనేజర్ తిరుపతయ్య, మత్స్య శాఖ ఏడి ఇంతియాజ్ ఖాన్, ఆక్వా కనెట్స్ సంస్థ ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు ఏపిఎంలు పాల్గొన్నారు.

# న్యాయవాదుల చట్టం సవరణకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ విస్తృత ప్రచారం

భద్రాద్రికొత్తగూడెం (నిజం చెపుతాం):అడ్వకేట్స్ యాక్ట్ కు సవరణ చేయటం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకు రానున్న ప్రతిపాదిత బిల్లును వ్యతిరేకిస్తూ మంగళవారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ న్యాయవాదులు విస్తృత ప్రచారం చేపట్టారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతిపాదిత సవరణలతో బార్ కౌన్సిల్ స్వతంత్ర ప్రతిపత్తి ప్రశ్నార్ధకం అవుతుందని న్యాయవాద వృత్తి మనుగడకు ప్రమాదకరంగా పరుణమిస్తుందని ప్రస్తుత చట్టాన్నే కొనసాగించాలని విదేశీ లాయర్లను అనుమతించొద్దని డిమాండ్ చేశారుప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ ముసాయిదా బిల్లు ప్రతిపాదనలపై అభ్యంతరాలు సలహాలు సూచనలతో కూడిన ఎనిమిది పేజీల వివరణాత్మక కరపత్రాన్ని ఏ.ఐ.ఎల్.యు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించి విడుదల చేశారు. జిల్లా వ్యాపితంగా న్యాయవాదులకు కరపత్రాన్ని పంపిణీ చేశారు. కరపత్రంలో కొత్త ముసాయిదా బిల్లులోని లోపాలు కేంద్ర ప్రభుత్వ ఏకపక్షవైఖరిని వివరించారు. ముసాయిదా బిల్లులో న్యాయవాదుల రక్షణ సంక్షేమ చర్యలపై ఏమీ లేకపోగా వృత్తిని ప్రమాదంలో పడేసే ప్రతిపాదనలు ఉన్నాయని తప్పుబట్టారు. ఎలాంటి చర్చలు సంప్రదింపులు లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఇష్టానుసారం సవరించాలని చూస్తే దేశవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కొత్త బిల్లుపై ఇప్పటికే ఐలు పరిశీలనలు ప్రతిపాదనలతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రప్రభుత్వానికి పంపినట్టు తెలిపారు. కేవలం న్యాయవిద్య చదువుకున్న వారు మాత్రమే న్యాయవాద వృత్తిలోకి అనుమతించాలని న్యాయవాదులు మాత్రమే బార్ కౌన్సిళ్లకు ప్రాతినిధ్యం వహించాలని ఏ.ఐ.ఎల్.యు. నాయకులు అభిప్రాయపడ్డారు. ఆయా రాష్ట్రాల బార్ కౌన్సిళ్లలోగానీ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలోకి గాని కేంద్ర ప్రభుత్వం ముగ్గురు న్యాయవాదేతర వ్యక్తులను నియమించాలని చూడటం అప్రజాస్వామ్య విధానమని విమర్శించారు. కొత్త సవరణ చట్టం న్యాయవాదుల ఉనికిని దెబ్బతీసేవిధంగా ఉందని గుర్తు చేశారు. కొత్త ప్రతిపాదిత ముసాయిదాలో తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ పేరే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం బార్ కౌన్సిళ్ల ఎన్నికలు ప్రజాస్వామ్య పద్దతిలో జరుగుతున్నాయని గుర్తు చేశారు. కేసులను ఎదుర్కొంటున్న న్యాయవాదులు ఆయా సందర్భాల్లో అనర్హతకు గురయ్యే ప్రమాదముందని అభిప్రాయపడ్డారు. లౌకిక, ప్రజాస్వామ్య, స్వతంత్ర భారతదేశంలో న్యాయవాదులతో సంప్రదించకుండా కొత్త చట్టం తేకూడదని స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని, న్యాయవాదులను కాపాడుకునేందుకు ఎంతవరకైనా వెళతామని స్పష్టం చేశారు. ప్రజలు, న్యాయవాదుల తరపున ఉద్యమాలు, పోరాటాలు చేయకుండా అడ్డుకోవడానికే కొత్త చట్టం ద్వారా నియంత్రించాలని కేంద్రం చూస్తున్నదని విమర్శించారు.



సామాజిక ఉద్యమాల్లో న్యాయవాదులు పాల్గొనకుండా చూడాలనుకోవడం అవివేకమని చెప్పారు. బార్ కౌన్సిల్ వ్యవస్థను నిర్వీర్యం చేయాలనుకోవడం కేంద్ర ప్రభుత్వ భ్రమ మాత్రమేనని వ్యాఖ్యానించారు. కొత్త సవరణ చట్టం ప్రతిపాదనల్లో మహిళలు, ఎస్సీ, ఎస్టీ న్యాయ వాదులకు రిజర్వేషన్లు కల్పించే ప్రతిపాదనలేవీ లేవని గుర్తు చేశారు. ఇప్పటివరకు కౌన్సిళ్లు స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయని, కొత్త సవరణ ముసాయిదా ఆ స్వతంత్రతను దెబ్బతీసేలా, వాటి స్వయం ప్రతిపత్తికే ప్రమాదం తెచ్చేలా ఉందని చెప్పారు. న్యాయవాదులు కాని వ్యక్తులను భారత బార్ కౌన్సిల్లో నియమించాలని చూస్తున్నదనీ ఇది న్యాయవాదులను అవమానించడ మేగాక కోర్టు అధికారాలను కించపరచడమే అవుతుందని చెప్పారు. ఆందోళన నిరసనలు ఉద్యమాలు చేయకుండా న్యాయవాదులను అణిచివేసే ప్రక్రియే కొత్త ముసాయిదా చట్టమని చెప్పారు. కొత్త బిల్లు ద్వారా న్యాయవాదులపై ఉక్కుపాదం మోపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. గాంధేయ మార్గంలో ఆందోళన చేసినా వృత్తి నుంచి బయటకు పంపే ప్రయత్నం కేంద్రం చేస్తున్నదన్నారు. విదేశీ న్యాయవాదులను దేశంలోకి అనుమతించరాదనీ వారిపై నియంత్రణ చేయడం సాధ్యం కాదన్నారు. విదేశీ న్యాయవాదులను దేశంలోకి అనుమతిస్తే భారత న్యాయవ్యవస్థను అవమానించడమే అవుతుందని చెప్పారు. న్యాయవాదులపై దాడుల నివారణకు ఎలాంటి ప్రతిపాదనలు కొత్త ముసాయిదాలో లేవని అభి ప్రాయ పడ్డారు. న్యాయవాదుల (సవరణ) బిల్లు–2025ని ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. కరపత్రాన్ని ఐలు నాయకులు ఎం.వి. ప్రసాదరావు, రమేష్ కుమార్ మక్కడ్, జె. శివరాం ప్రసాద్, కె.పుల్లయ్య, పి.కిషన్ రావు, పాయం రవివర్మ, బండారు అరుణ్, రావిలాల రామారావు, అరికాల రవి కుమార్, మెదరమెట్ల శ్రీనివాస రావు, యు.గౌతమ్ కుమార్ తదితరులు ఆవిష్కరించారు.

# రాజకీయం కోసం రాలే... రైతులకోసం వచ్చా...

**- కేసిఆర్ రైతులను రాజును చేశారు..**

**- రేవంత్ రైతులను మోసం చేశారు**

**- దగాకోరు ప్రభుత్వం కాంగ్రెస్...**

**- లక్షల బస్తాలు ధాన్యం తడిసిన కనికరం లేదు..**

**- రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు...**

**- బస్తాల కాడ రాజకీయం తగదు..**

**- ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతాం...**

**- ఎకరాకు 20వేలు నష్టపరిహారం ఇవ్వాలి**

**- సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర**



కల్లూరు ఏప్రిల్15(నిజం న్యూస్):రాజకీయం చేయడానికి రాలేదని రైతుల కోసం వచ్చానిఅకాల వర్షంతో తడిచిన, మొలకులు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కల్లూరు మండలం పుల్లయ్య బంజర్ శివాలయం వద్ద ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో మాట్లాడి జరిగిన నష్టాన్ని పరిశీలించి,అనంతరం బిఅర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ధర్నా చేపట్టారు. సందర్భంగా సండ్ర మాట్లాడుతూ...తడిచిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని,నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ నిర్లక్ష్యం, ముందు చూపు లేకపోవడంతో అకాల వర్షాలకు జిల్లాలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.బస్తాలు ఇవ్వకపోవడం,ట్రాన్స్పోర్ట్ ఏర్పాటు చేయకపోవడం,మిలర్లను ఒప్పించటం లో విఫలం అవటం తోనే నేడు ఈ పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్క పుల్లయ్య బంజర కొనుగోలు కేంద్రంలోనే లక్ష బస్తాల ధాన్యం వర్షానికి తడిచిపోయిందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లాకు ప్రత్యేక అధికారిని నియమించి, తడిచిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.కాళీ గన్ని సంచులను అధికారుల పర్యవేక్షణ లేకుండా, గ్రామాలలో గల కాంగ్రెస్ నాయకుల వద్ద ఉంచి వారికి ఇష్టమైన వారికి ఇస్తున్నారని, మండలంలో ఒక గ్రామంలో ఖాళీ సంచుల కోసం కాంగ్రెస్ పార్టీలోని రెండు గ్రూపులు వారు అధికారుల ఎదుటనే ఘర్షణ పడ్డారని, విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వము హయాంలో పశ్చిమ బెంగాల్ నుంచి సంచులను తెప్పించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యమును కొనుగోలు చేసామని తెలిపారు.రైతే రాజ్యంగా కాంగ్రెస్ పాలన అని మాయమాటలు చెప్పి, రైతులను ప్రభుత్వం ఆగమాగం చేసిందని, దుయ్యబట్టారు. ధాన్యం బస్తాలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇళ్లల్లో మంచి రాజకీయాలు చేస్తున్నారని ఎన్నడూ లేని విధంగా రైతులపై కక్షగా చెబుతున్నారని ఆరోపించారు. కనీసం కలెక్టర్ కానీ, జిల్లా అధికారులు కానీ, మండల అధికారులు కానీ ఇంత పెద్ద ఎత్తున రైతులకు నష్టం కలిగితే కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన పాపాన పోలేదని, రాబోయే కాలంలో రైతులు ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ముగ్గురు మంత్రులు ఉండి కూడ ఈ జిల్లాకు ఏమి ఉపయోగం లేదని మంత్రులందరూ ఆకాశంలో హెలికాప్టర్ల మీద తిరగడమే సరిపోతుందని, భూమిని నమ్ముకున్న రైతుల కోసం భూమ్మీదికి దిగాలని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలెపు రామారావు,సత్తుపల్లి మునిసిపల్ మాజీ చైర్మన్ కూసంపూడి. మహేష్,సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోగోలు లక్ష్మణరావు, మాజీ జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు, మండల నాయకులు పెద్దబోయిన. మల్లేశ్వరరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, ,పెడకంటి రామకృష్ణ, షేక్ కమ్లి, కొరకొప్పు ప్రసాద్, సీఎచ్ కిరణ్ కుమార్, అజ్మీర జమలయ్య, ఖమ్మం పాటి రమేష్, వాసిన నారాయణరావు, గంగవరపు. శ్రీనివాసరావు, కళ్యాణపు కొండలరావు, నందిగాం ప్రసాద్, రాఘవులు, బానోత్ కృష్ణ, నేపాల్ కృష్ణ, బారిష్టర్, షరాబు వెంకటేశ్వరావు, వీరకృష్ణ, నాగయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు,పుల్లయ్య బంజార, గ్రామ రైతులు, మండల రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల దుకాణంగా మారిన ట్రాఫిక్ పోలీస్ బూత్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 15(నిజం చెపుతాం) చింతపండు నరసయ్య అయ్యో పాపం ఒక అధికారి కోసం వేసిన పోలీస్ బూతులో పండ్ల బాక్సులు పెట్టి పండ్ల రోడ్డుపై అమ్ముతున్న వైన్యం ఆ యొక్క పోలీస్ బూతులు పండ్ల బాక్సులు పెట్టుకొని ఈ యొక్క పండ్లను రోడ్డుపై వ్యాపారం చేస్తున్నడంతో అక్కడ పండ్లు కొనడానికి వచ్చిన వాహనాలు మాత్రం రోడ్డుపై వాహనాలు నాడీ రోడ్డుపై ఆపి కొంటున్నారు అయితే మిగతా వాహనదారులకు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అయితే ఇది ఎక్కడో కాదు మన నిర్మల్ జిల్లా క్లాక్ టవర్ దగ్గర మున్సిపాలిటీ ఆఫీస్ ముందర చుట్టూ మలుపు ఉన్న చూడకుండా రోడ్డుపై వచ్చి పండ్ల అమ్మకాలు జరుపుతున్నారు అయితే అక్కడ డ్యూటీ పడిన పోలీస్ అధికారి ఎక్కడ కూర్చుండాలో అర్థం కాక విధులు నిర్వహించాల్సిన పోలీసులు రోడ్డుపై నిల్చునిబీ ఇంటికి




వెళ్ళిపోతున్నారు యొక్క విషయంపై జిల్లా ఎస్పీ స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు తెలిపారుం

# జహంగీర్ పీర్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి,ఏప్రిల్ 15 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - పటాన్చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు మారబోయిన రాజు యాదవ్ తో కలిసి కుటుంబ సమేతంగా ప్రత్యేక ప్రార్థనలు చేపట్టిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ . ఈ సందర్భంగా నూతన వధూవరులు రాగం జాగృతి అనిరుధ్ యాదవ్ చాదర్ సమర్పించి మొక్కు చెల్లించుకున్నారు. తన డివిజన్ మరియు నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



# మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చౌరస్తా వద్ద ఎలాంటి దుకాణాలు ఏర్పాటు చేయవద్దు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కేంద్రంలో ని మౌలానా అబుల్ కలాం ఆజాద్ క్లాక్ టవర్, చౌరస్తా లో ఇరువైపులా ఉన్న రోడ్లపై తోపుడు బండ్లు,టిఫిన్ సెంటర్లు, బండ్లు,పండ్ల బండ్లు,శీతల పానీయాల బండ్లు పెట్టడం కారణంగా తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఇక్కడ ప్రతిరోజు కచ్చితంగా నాలుగు నుంచి ఐదు సాధారణ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే మార్గంలో ఆర్డీవో మూలమలుపు వద్ద, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, అమలుకు వద్ద ఎప్పుడంటే అప్పుడు పై వాటిని నిలిపివేయడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకొని సదరు ప్రాంతంలో పెడుతున్న ఆ వాటన్నింటిని తొలగించి తగిన విధంగా హెచ్చరిక సూచికల సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని విన్నవించారు గత ఒకరోజు అక్కడ ఒక వికలాంగుడు దుకాణం కూటికోసం పెట్టుకుంటే ఆ యొక్క దుకాణాన్ని మున్సిపల్ అధికారులు ఆ యొక్క వికలాంగుని దుకాణాన్ని తొలగించి ఈరోజు వీరి దుకాణాలకు ఎలా పర్మిషన్



ఇచ్చారని.మహమ్మద్ ఉస్మాన్ వ్యవస్థాపకులు,జిల్లా అధ్యక్షులు, కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ,నిర్మల్ జిల్లా. తరపున తెలియజేయడం జరిగింది ఆ యొక్క దుకాణాలను తొలగించకపోతే పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడతామని సంఘ సభ్యులు తెలిపారు

# జోరుగా ఇసుక దందా పట్టించుకోని అధికారులు







వంగూరు ఏప్రిల్ 15 (నిజం చెపుతా%శీ% )నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండలంలోని దుందుభి వాగు నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. గత రెండు రోజుల నుండి రాత్రి 11 గంటలకు ఎలాంటి పత్రాలు లేకుండా మిట్ట సదగోడు నుండి చౌదర్పల్లి గ్రామానికి ఇసుక రవాణా చేస్తున్నారు. పోలీస్ యంత్రాంగం వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


# తాహాసిల్దార్ కార్యాలయం ముందు గిరి కొత్తపల్లి గ్రామస్తుల నిరసన

మాడ్గుల ఏప్రిల్ 15 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని గిరికొత్తపల్లి గ్రామానికి చెందిన అనుముల నర్సిరెడ్డి,మనోహర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తాహాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరి కొత్తపల్లి గ్రామ శివారులో సర్వే నెంబర్ 219 లో 7.09 గుంటల వ్యవసాయ భూమిపై గత కొన్ని సంవత్సరాల నుండి ప్రోహిబిటెడ్,(ఖరీజు ఖాతా),కోర్టు కేసు ఉండగా తాసిల్దార్ అవేమి పట్టించుకోకుండా అదే గ్రామానికి చెందిన కాసాని కృష్ణారెడ్డి,కాసాని శ్రీనివాస్ రెడ్డి,కాసాని లక్ష్మమ్మ,ధోణం ప్రభాకర్ రెడ్డి లకు ఆ భూమికి సంబంధం లేని వ్యక్తులకు 3:00 ఎకరాలు పట్టా చేసినట్టు వారు ఆరోపించారు.ఈ విషయంపై సంబంధిత ఉన్నత అధికారులు చొరవ చూపి మాకు తగు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ విషయంపై తాసిల్దార్ వినయ్ సాగర్ ను పలుమార్లు చరవాణిలో వివరణ కొరకు సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.



# అందాలొలికే దిలావర్ పూర్ మండల్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 15(నిజం చెప్పుతాం) అసలే ఎండాకాలం నిర్మల్ నుండి 6 కిలోమీటర్ల దూరంలో గల సిర్గాపూర్ రహదారి వద్ద పచ్చని చెట్ల మధ్యలో పచ్చడి కూడిన పసుపు రంగు పూలతో కలకలలాడుతున్న సిర్గాపూర్ రోడ్డు హైదరాబాద్ ఉండి వచ్చే వాహనాలు మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఆ యొక్క చెట్ల కింద సేద తీర్చుకుంటున్నారు దిలావర్ పూర్ మండలం సిర్గాపూర్ వద్ద జాతీయ రహదారి 222 ఇరువైపులా ఎక్కువగా పెరిగిన చెట్ల కొమ్మలు పందిరి రూపమెత్తాయి.సుమారు అరకిలో మీటర్ మేర రోడ్డుకి ఇరువైపులా భారీగా పెరిగిన చెట్ల కొమ్మలు పై భాగంలో కలిసి దేవుడు వేసిన పందిరి అనే మాదిరి తయారైంది. దంచి కొడుతున్న ఎండలతో అటు గుండా వెళ్తున్న భారీ సాధారణ వాహన చోదకుడు కాసేపు ఆడా సేద తీరుతున్నారు. దీనికి తోడు పసుపుపచ్చ రంగులో



పూసిన పువ్వులు మరింత చూడ ముచ్చటనవుతున్నాయి.అశోక చక్రవర్తి కాలపు కల ఇప్పుడు నేరవేరుతుందని వారు ప్రశంసలు వాహనదారులు కురిపిస్తున్నారు.

# ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే భూబదలాయింపులు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఏప్రిల్ 15 (నిజం చెపుతాం) జిల్లాలో అభివృద్ధి పనుల నిర్వహణలో అటవీ భూముల వినియోగానికి సంబంధించి ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం మేరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ భూములపై చేపట్టే అభివృద్ధి పనులకు పరివేశ్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలోనే మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగేలా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ భూముల్లో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ప్రాజెక్టులు, పంచాయతీ భవనాలు తదితర నిర్మాణాల కోసం తప్పనిసరిగా పరివేశ్ పోర్టల్లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ జోన్లో ఉంటే కేంద్ర, రాష్ట్ర వైల్డ్ లైఫ్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి




చేయడానికి అటవీ శాఖ రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయంగా పని చేయాలన్నారు. అనంతరం పరివేశ్ పోర్టల్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# బూరుగడ దేవాలయం లోశ్రీఆంజనేయ స్వామికి పంచామృత అభిషేకం కార్యక్రమం



హుజూర్ నగర్ ఏప్రిల్ 15 నిజం చెపుతాం న్యూస్ మన బూరుగడ్డ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రములో బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవాలయంలో క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి" వారికి పంచామృత అభిషేకము, 108 తమల పాకులచే ఆకుపూజగంధ సింధూరము, పానకం, వడపప్పు, పండ్లు, నారికేళము, పులిహోర వడమాల, ప్రసాద నివేదనలతో పూలదండ అలంకరణ సహిత పూజా కార్యక్రమమును జరిగినది, ఈ కార్యక్రమంలో: ఆలయ చైర్మన్



యరగాని గురువయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపిరిశెట్టి హరీష్ కుమార్. వేముల నరసింహారావు. కోలా కృష్ణ ప్రసాద్. పెనుబెల్లి హనుమంతరావు. మేరిగా కవిత, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారా చార్యులు, మరియు కొత్త ప్రవీణ్ కుమార్ గుప్తా, యరగాని గోపాలం. శీలం సైదులు. పూర్ణ. నాగేంద్ర ప్రసాదు. అంజయ్య. వెంకటేశ్వర్లు, వీరస్వామి. అనసూర్యమ్మ. ముడుంబై లక్ష్మి, అరుణమ్మ. పుష్ప. కావ్య. కళావతి. విజయ. మరియు ఆలయ సిబ్బందిఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఫలితాలు ముఖ్యం కాదు ...ప్రాణం పదిలం.

**- విద్యార్థులకు తల్లిదండ్రులే ధైర్యం నిరిపి, విజయం వైపు పయనింప చేయాలి**



తుంగతుర్తి ఏప్రిల్ 15 నిజం చెపుతాంఫలితాలు రేపే లేదా నేడే విడుదల అనే ప్రకటనలు టీవీలో పత్రికలో సోషల్ మీడియాలో చూసి కొంత మంది విద్యార్థిని, విద్యార్థులు ముఖ్యంగా ఆత్మ న్యూనతా భావానికి గురి కావడం జరుగుతుంది. దీనికి కారణం ఏదో తెలియని భయం, ఆత్రుత ఆందోళన విపరీత ధోరణికి గురి కావడం వల్ల ఫలితాలు అనగానే పిల్లలు ఇటీవల కాలంలో తనువు చాలించడం పేపర్లలో చూస్తున్నాం. చదివేది పరీక్షల కోసమా పరీక్షల ఫలితాల కోసమే అన్నట్లుగా తయారయ్యింది ప్రస్తుత విద్య. ఫలితాల కోసం ఎదురుచూసే పిల్లలు, పిల్లల కన్న పిల్లల తల్లిదండ్రులు వీరి పిల్లల ప్రగతిపై విపరీతమైన అంచాలు పెట్టుకోవడం వల్ల, పిల్లలపై తల్లిదండ్రుల ప్రభావం మూలంగా ఒత్తిడితో కూడిన చదువులు ఈ చదువులకు మార్కులు కొలమానం ఈ మార్కుల కొలమానం కు ఎంత ఖర్చు చేసామనే భావనతో తల్లిదండ్రులు ఉండటం మూలంగా డబ్బులను మార్కులతో పోల్చడం వలన సామాజిక వాతావరణం పోయి, ఆర్థిక వాతావరణం తో ముడిపడి, మానసిక సమస్యలు పెరిగిపోయి అమ్మానాన్న అంచనాలకు అందుకోలేక ఒత్తిడిని తట్టుకోలేక దిక్కు తోచని స్థితిలో అనుకున్నది ఒక్కటి అయినది ఇంకొకటి, చెపుతున్నదొకటి చేసేది ఇంకొకటి అని కొందరు మధ్య మత్తులో క్షణిక ఆవేశంలో ఏమి తెలియనిస్థితిలో బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు.సామాజికపరంగా: పక్కింటి పుల్లారావు కొడుకు కాలేజీ టాపు నువ్వు ఉన్నావు దేనికి పనికిరావు నీవల్ల ఏమి ఉపయోగం లేదు తినడం తిరగడం తప్ప చదువుకునేది లేదు ఫ్రెండ్స్ ఆటా అనుకుంటూ జులాయిగా తిరుగుతున్నావు పక్కవారితో లేదా ఇతరులతో కుటుంబ సభ్యులు లేదా బంధువులతో పిల్లలను పోల్చే ప్రతిసారి దేప్పి పోవడం మూలంగా.తరగతి వాతావరణం: చదువుకునే రోజుల్లో ప్రతిరోజు క్లాసులో ఏదో ఒక వ్యపకం తన మనసులో ఉండి సారు చెప్పే క్లాసు పైన దృష్టి పెట్టకుండా ఇతర విషయాల మీద ధ్యాసను లగ్నం చేసి చెప్పే క్లాస్ పైన శ్రద్ధ వహించకుండా ఉండడం మూలంగా చదివిన పాఠం అర్థం కాకపోవడం వల్ల ఈ పాఠంకు అనుబంధంగా ఉండే మరొక టాపిక్ అర్థం కాకపోవడం వల్ల క్రమక్రమంగా పూర్తిగా వదిలివేయటం జరుగుతుంది. దీనికి కారణాలు అర్థం కాకపోవడం ఇష్టం లేకపోవడం మీడియమ్ అర్థం కాకపోవడం మరి ఇతర కారణాలు ఉండి ఉండవచ్చు.

ఫలితాల పై ఆందోళన: సంవత్సర కాలమంతా సెలవు తీసుకొని పరీక్షల సమయంలో చదువుదాం అని చదివిన దానిని తనకు తెలిసిన విధానంలో పరీక్షలు రాస్తూ ముందుకు సాగడం జరుగుతుంది. ఇలా జరిగిన క్రమంలో తాను చదివింది రాసింది తనకు మాత్రమే తెలుసు ఇతరులకు తెలవదు ఇతరులకు తెలిసే సమయం ఓన్లీ ఫలితాలు మాత్రమే, ఈ ఫలితాలు 10 లేదా 12 సంవత్సరాల చదివిన చదువుకు పబ్లిక్ వాతావరణంలో నా యొక్క స్టేటస్ తెలిసిపోతుంది అమ్మ నాన్న ఇతరుల కుటుంబ సభ్యులు ఏమనుకుంటారో అని...

నివారించడం:

1.తల్లితండ్రుల ఆశయాలు పిల్లల వ్యక్తిగత విషయాలపై ప్రభావం చూపకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

2. నేను చేయలేకపోయాను ఇప్పుడు ఈ రంగంలో మీరు ముందు ఉండాలి అని పిల్లల ప్రమేయం లేని కోర్సులతో వారికి ఇష్టం లేని సబ్జెక్టులో చేర్పించకండి వారి ఇష్టానికి మీరు సపోర్ట్ చేస్తూ లోటుపాటులు చెబుతూ ముందుకు కదలండి.

3. పిల్లలపైన ఆర్థిక భారం మోపకండి మీ చదువుకు ఇంత అంత ఖర్చు చేసాము నీకు ఇవే మార్కులు వచ్చాయి అనే మాటలు రాకుండా చూసుకోండి.

4. మీరు ఎప్పుడు కానీ ఇతర పిల్లలతో లేదా కుటుంబ సభ్యులతో పోల్చకండి, ఎవరి సామర్థ్యాలు వారికి ఉంటాయి.

5. ఈ ఫలితాల సమయంలో తీసుకున్న శ్రద్ధ ప్రతిరోజు చదువు మీద శ్రద్ధతో కూడిన దృష్టిని కేంద్రీకరించినట్లయితే ఖచ్చితమైన మంచి ఫలితాలు చూడవచ్చు.

6. మానసిక ఉల్లాసం కోసం ఆటలు, పాటలు, విహారయాత్రలు పిల్లలతో కలిసి ప్రయాణించండి, మీకు మీ పిల్లలకు మధ్య అమితమైన ప్రేమ బంధం పెరిగే ప్రతి విషయంలో మీతో పంచుకుంటూ వారి ప్రాబ్లమ్స్ మీకు చెప్పడం వల్ల సమస్యకు మీరు సొల్యూషన్ చేయగలరు, చేయడం జరుగుతుంది.

7. మానవ మునగడకు మార్కులే ప్రధానం కాదు ఒక భాగం మాత్రమే అని చెప్పండి. నేను సాధించాలి చేయాలి తపన తాపత్రయం ఉంటే ఏదైనా చేయవచ్చు, సాధించవచ్చు ఉదాహరణకి బల్బు కనుగొన్న థామస్ అల్వ ఎడిసన్ మాదిరిగా.

8. విద్యా ఉపాధిని పెంచే విధంగా ఉండాలి కానీ ఊపిరి తీసుకున్న విధంగా ఉండకూడదు అని మన పాఠశాలలో చెప్పే విధంగా చూడండి.

9. విపరీత సోషల్ మీడియాకు దూరంగా ఉండండి మద్యం, మాదకద్రవ్యాలు, అని అర్థాలను గురించి తెలుసుకోండి, పిల్లలకు తెలియచెప్పండి.

10. మానవ మనుగడకు సాధించి చేసి చూపే సమాజం అవసరం. ఈ సమాజంలో సముద్రంలోనే ఆలమాదిరిగా మంచి చెడులు, కష్టాలు ఇష్టాలు, నష్టాలు లాభాలు, కెరటంలాగా ఎగిరి పడుతు ఉంటాయి దీనిలో ఎగిరే పడుతున్న కెరటం నాకు ఆదర్శం పడినా లేస్తుంది లే అనే మానసిక భావన కలిగి ఉన్నత లక్ష్యం వైపు, సమాజ శ్రేయస్సు కోసం, భవిష్యత్తు బాటలు వేసుకోవాలని నా అభిప్రాయం.

**జడల నాగరాజు....సైకలాజికల్ కౌన్సిలర్. వెలుగుపల్లి**

# సిఎస్ఐ చర్చిలో మట్టల వారము కార్యక్రమం

హుజూర్ నగర్ ఏప్రిల్ 15 నిజం చెపుతాం న్యూస్ మట్టలవారము శుభ సందర్భంగా హుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ సిఎస్ఐ పెద్ద చర్చిలో పాస్టర్ ఫ్రాంక్లిన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ హుజూర్నగర్ పట్టణంలో నిర్వహించడం జరిగింది ఈత మట్టలు పట్టుకొని పెద్దలు మహిళలు యువకులు చిన్నలు అందరూ ఏసుక్రీస్తు నామమును స్తుతిస్తూ ఘనపరుస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలోసిఎస్ఐ ఫాస్ట్ రేట్ కమిటీపాస్టర్ ఫ్రాంక్లిన్ సెక్రెటరీ కోల్లపూడి పద్మ ట్రెజరర్ కోలపూడి జ్యోతి యోహాన్ కోల్లపూడి జాన్ వెస్లీ రాగి విజయ రాణి. మామిడి మేరీ. పెద్దలు మామిడి ఇమ్మానుయేలు. కోలపూడి ఏసురత్నం. కోలపూడి కళ్యాణ్. డేవిడ్. మాద ఏసు. దగ్గుపాటి సతీష్. సాధనాల సుదర్శన్. భారతమ్మ. రోజమ్మ. అరుణామణి. చాలామంది పాల్గొని ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలకు చేరిన వంట పాత్రలు

గరిడేపల్లి ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)మంగళవారం రోజు గరిడేపల్లి మండలంలో ప్రభుత్వం వారి నుండి (37) పాఠశాలలకు మధ్యాహ్న భోజన%శీ% వంట వండుటకు వంట పాత్రలు వచ్చినవి, ఇట్టి పాత్రలు మండల విద్యాధికారి పానుగోత చత్రు నాయక్ ఆధ్వర్యంలో 37 పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సువర్ణ, కనకయ్య, నరసకుమారి, నాగమణి, నాగమణి, ప్రసన్న కుమారి, పిచ్చయ్య, వెంకటేశ్వర్లు తో పాటు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హైమావతి, వెంకటేశ్వర్లు, బాల సైదిరెడ్డి, సైదులు, గోవిందు, రాజారావు పాపయ్య, రవి నాయక్, కృష్ణయ్య, వీరబాబు, విజయలక్ష్మి, సైదిరెడ్డి, లక్ష్మీనారాయణ, రజిత, నాగేశ్వరరావు, వీరస్వామి, సిఆర్పిలు పాల్గొన్నారు. గతంలో ఇచ్చిన పాత్రలు చాలావరకు పాడైపోయినందున ఈ వంట పాత్రలు వచ్చినందుకు మధ్యాహ్న



భోజన ఏజెన్సీ నిర్వాహకులు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తపరిచారు.

# హెచ్ ఎన్ఎస్ బ్రదర్స్ లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం

గరిడేపల్లి ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)మంగళవారం రోజు గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న గారకుంట తండ గ్రామంలో హెచ్ ఎన్ఎస్ బ్రదర్స్ లయన్స్ క్లబ్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో గరిడేపల్లి మండల పరిధిలో ఉన్న ప్రజలు మరియు గారకుంట తండా ప్రజలు 110 మంది పాల్గొన్నారు. కంటి వైద్య శిబిరంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 36 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని అన్నారు. వీరిని సూర్యాపేట లయన్స్ క్లబ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అదేవిధంగా గ్రామంలో హెచ్ ఎన్ ఎస్ బ్రదర్స్ మరెన్నో సేవా కార్యక్రమాలునిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆప్తాల మాలజిస్ట్ బంగారు స్వాతి, క్యాంపు ఆర్గనైజర్ బాణాల వీరేందర్ చారి, హెచ్ ఎన్ ఎస్ బ్రదర్స్ సభ్యులు కార్యక్రమం నిర్వాహకులు గుగులోతు నరేందర్ నాయక్,



బచ్చలకూరి కోటయ్య, రవీందర్, వెంకట్రామ్, జెత్య, రవి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# కీతవారిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన తహసిల్దార్ బండ కవిత**

గరిడేపల్లి ఏప్రిల్ 15 (నిజం చెపుతాంప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రాయని గూడెం ఆధ్వర్యంలో కీతవారిగూడెంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని గరిడేపల్లి మండల తహసిల్దార్ బండ కవిత పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ ప్రారంభించారు. మంగళవారం రోజు ప్రారంభోత్సవ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధరతో పాటు కింటాకు 500 బోనస్ మధురంగా పొందవచ్చు అని, ప్రభుత్వం రైతుల డబ్బులను వారం రోజుల లోపల వారి ఖాతాలో నమోదు చేస్తుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని ఉపయోగించుకుని తమ ధాన్యాన్ని అధిక ధరకు అమ్ముకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనజ ఏ ఈ ఓ రియాజ్ సంఘ డైరెక్టర్లు వీరస్వామి, మంగళగిరి కృష్ణ, పెమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, కడప రజిత, సుకన్య, పోటు నాగేశ్వరావు, బొల్లెపల్లి రామనాథం సంఘా సిబ్బంది సీఈఓ కనకయ్య, దొంగరి శ్రీనివాస్, పాలేల్లి అంజయ్య, నకిరేకంటి



సాయిలు, మండల కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు యాదవ్, గుండు రామాంజిగౌడ్, ముత్తినేని సురేష్, బాల్దూరి సందీప్, ముత్తినేని సుబ్బయ్య, మంగళగిరి నాగరాజు, పొర్ల వెంకటేశ్వర్లు, గుండు సైదయ్య, జుట్టుకొండ అంజయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, ఎస్కే సైదా హుస్సేన్, కాత్రేవుల సైదులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుని సత్యనారాయణ గౌడ్ జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్**

తుంగతుర్తి, ఏప్రిల్ 15 నిజం చెపుతాంబిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు గౌడ్ చర్లసత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ శాలువాతో సత్కరించి వారు శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ అనుబంధ సంఘమైన కార్మిక విభాగం అభివృద్ధికి చేస్తున్న వివిధ కార్యక్రమాలను చూసి అభినందించారు. అదేవిధంగా పార్టీలో నాయకునిగా ఎదుగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని



ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ం

# రుణమాఫీ లాగ రైతు భరోసా కూడా కథ కంచికేనా

**- సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు**

గరిడేపల్లి ఏప్రిల్ 15 (నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం ఉగాది నాటికి రైతులందరికీ రైతు భరోసా నిధులను వారి ఖాతాలలో జమ చేస్తామని చెప్పి ఇన్ని రోజులు అవుతున్నా, లక్షలాది మంది రైతుల ఖాతాలలో నేటికీ కూడా రైతు భరోసా నిధులు జమ కాలేదని సిపిఐ మండల కార్యదర్శి పోక వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రోజు గరిడేపల్లి మండలం గానుబండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల విషయంలో ఈ ప్రభుత్వం చెప్పేదానికి, చేసే దానికి పొంతన లేకుండా పోయిందని, ఏ ఒక్క మాట కూడా కరెక్ట్ గా ఉండటం లేదని, రైతు రుణమాఫీ విషయంలో అందరి రైతులకు నేటికీ కూడా రుణమాఫీ చేయకుండా, రుణమాఫీ చేసినామని, పూర్తి అయిందని ప్రచారం చేసుకుంటున్నారని, గ్రామాలలోకి వెళ్తే రైతులు వాస్తవాలు చెప్తారని ఆయన అన్నారు. 2 లక్షల పైన తీసుకున్న ఋణం తీసుకున్న వారు, పై పైసలు చెల్లిస్తే వెంటనే రెండు లక్షల రూపాయలు వాళ్ళ ఖాతాలో జమ చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , వారి మంత్రివర్గ సహచరులు చెప్పి మాట తప్పారని ఆయన అన్నారు. అందరికీ రుణమాఫీ చేయకుండానే రుణమాఫీ పూర్తి అయింది అని చెప్పుకోవడం సిగ్గుచేటని రైతులు వద్దకు వస్తే నిజాలు చెప్తుతారని ఆయన అన్నారు. రైతు భరోసా నిధులు కూడా సాగదీస్తూ సాగదీస్తూ అధికారంలోకి వచ్చి రెండో సంవత్సరం అవుతున్నా ఇంతవరకు ఒక కారు కు కూడా రైతు భరోసా నిధులను జమ చేయలేదని, ఇంకా రెండు రోజులు పోతే రైతు భరోసా కూడా పూర్తయింది, అందరి రైతుల ఖాతాలలో పైసలు జమ చేసినామని



చెప్పుకున్నా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. రైతుల విషయంలో మోసం చేసిన పాలకులు ఎవరు ముందరపడ్డ చరిత్ర లేదని, రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల ఓట్ల కోసం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని,రైతు రుణమాఫీని మిగిలిన రైతులకు కూడా ఇచ్చి, రైతు భరోసాను రైతులందరి ఖాతాలలో జమ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, పోకల ఆంజనేయులు, షైక్ నబిసాహెబ్, ఈద సైదులు, షేక్ పీరసాహెబ్, పోకల నర్సింహారావు, పంగ సైదయ్య, పాలేల్లి సైదులు, శేషమ్మ, సాంబయ్య, నందిపాటి కాశయ్య, తాళ్ల తిరపయ్య, మెండే వెంకటేశ్వర్లు, లింగరాజు, ముండ్ల కోటయ్య, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

**- జిల్లా ఏసీబీ అధికారి జగదీష్ చందర్**
**- వసతి గృహంలో ఎక్కువ విద్యార్థులు, పూర్తి స్థాయిలో రికార్డులు లేకపోవడంపై అధికారుల ఆగ్రహం**

తుంగతుర్తి ఏప్రిల్ 15 నిజం చెపుతాంసూర్యాపేట జిల్లా, తుంగతుర్తి ఎస్సీ బాలికల వసతి గృహంలో వసతి గృహ అధికారిని నిర్లక్ష్యపు సమాధానం, విద్యార్థులు ఎక్కువ రికార్డు చూపడం, అరకొర వసతులు ఉండడంతో రాష్ట్ర అధికారుల ఆదేశం మేరకు బాలికల వసతి గృహం పై ఏసీబీ దాడులు చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.జిల్లా ఏసీబీ అధికారి జగదీష్ చందర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు రాష్ట్రంలో పలు సంక్షేమ హాస్టల్లో అవినీతి జరుగుతున్నట్లు ఫిర్యాదు మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహానికి 6 గంటలకు వచ్చి సుమారు 4 గంటల వరకు సంబంధిత వసతి గృహ అధికారి మార్తమ్మ సహా కలిసే రికార్డును పరిశీలించినట్లు పేర్కొన్నారు. ప్రతిరోజు వసతి గృహానికి 25 మంది విద్యార్థులు ఉండగా రికార్డులు 51 మంది విద్యార్థులు ఉ



న్నట్లు ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి ,ఆడిటర్ ప్రణయ్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు లీగల్ మెట్రాలజీ అధికారి చిట్టి బాబులతో కలిసి పూర్తిస్థాయిలో విచారణ చేసినట్లు తెలిపారు., అదనంగా ఫుడ్ మెటీరియల్స్ తీసుకొని, ప్రభుత్వాన్ని నష్టపరుస్తున్నట్లు గ్రహించినట్లు తెలుపుతూ పూర్తి నివేదికను జిల్లా, రాష్ట్ర ఉన్నత అధికారులకు పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపంగు రమేష్ కు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారం

కోదాడ, ఏప్రిల్ 15 (నిజం చెపుతాం)కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ కు మరో జాతీయ అవార్డు లభించింది. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట లో అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అంతర్జాతీయ గుర్తింపు పొందిన స్వర్ణ సోషల్ సర్వీస్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ సామాజిక సేవకునిగా గుండెపంగు రమేష్ చేస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారానికి ఎంపిక చేసి అవార్డును అందించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తాను స్వచ్ఛందంగా చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు గుర్తింపుగా ఈ జాతీయ స్థాయి పురస్కారం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ పేరిట అవార్డు తీసుకోవడం పట్ల ఆనందం




వ్యక్తం చేశారు.ఈ అవార్డు నాలో మరింత సామజిక పెంచిందని తెలిపారు.

# ఒక్క అడుగుతో పెద్ద మార్పు!

'పక్షులు మానవునికి జీవన గమనం నేర్పుతాయి. వాటిని కాపాడటం మన కర్తవ్యం' అంటారు భారతదేశ పక్షి శాస్త్ర పితామహుడు సలీం అలీ. జీవ పరిణామ క్రమంలో ఉద్భవించిన అద్భుత జంతుజాలమే పక్షులు. ఈ సృష్టిలో పక్షులది ఒక ప్రత్యేకమైన స్థానం. ప్రకృతికి అందాన్ని, మానవాళికి జీవవైవిధ్యంతో పాటు ఆనందాన్ని అందిస్తాయి. 'భూమిపై జీవితం యొక్క గొప్ప ఆనందాలలో పక్షుల గానం ఒకటి' అంటారు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు రాబర్ట్ లిండ్. వీటి జీవన విధానం మనిషికి సహనాన్ని, శ్రమను, స్వేచ్ఛను నేర్పుతాయి. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో కీలకమైన పాత్ర పోషిస్తాయి. పక్షులు-పర్యావరణం మధ్య ఉన్న అవినాభావ సంబంధం మానవాళి మనుగడకు అత్యంత ముఖ్యమైనది. వ్యవసాయంలో కీలకమైన పాత్ర వహిస్తాయి. పంటలకు హానిచేసే, కీటకాలను, పురుగులను తినడం ద్వారా తెగుళ్లు రాకుండా పరోక్షంగా పంటలను రక్షిస్తాయి. పువ్వుల్లోని పుప్పొడిని ఒకచోటు నుండి మరోచోటుకు తీసుకువెళ్లి పునరుత్పత్తికి సహాయపడతాయి. విత్తనాలను వ్యాప్తి చేయడంలో సహాయపడటం ద్వారా అడవుల పెరుగుదలకు సహకరిస్తాయి. చనిపోయిన జంతువులను తినే రాబందు వంటి పక్షులైతే పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలోనూ సహాయపడతాయి. అందుకే-'పక్షులు వ్యవసాయానికి, పర్యావరణానికి సహజ మిత్రులు' అంటారు.ఒక్క మాటలో చెప్పాలంటే, పక్షులు మానవాళికి అవసరమైన ఆహార గొలుసులో ముఖ్యమైన భాగంగా ఉంటూ పర్యావరణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ప్రాముఖ్యతను వివరిస్తూ 'ప్రతిదీ మరొకదానితో ముడిపడి ఉంది' అంటారు జాన్ ముయిర్. పర్యావరణంలోని ఈ సంక్లిష్టమైన సంబంధాలలో పక్షులు ఒక ముఖ్యమైన బంధం. పక్షులు, మూగజీవాలు కళ్ల ముందే చనిపోతున్నా పెద్దగా పట్టించుకోరు చాలామంది. కానీ, ఓ పక్షి ప్రాణాలు కాపాడేందుకు స్వయంగా జడ్జి, కలెక్టర్ రంగంలోకి దిగారు. కన్నూరు జిల్లా, ఉల్లిక్కల్ పంచాయతీ పరిధిలోని మూసేసిన ఓ టెక్స్టైల్ షాపు గ్లాస్ ప్యానెల్లో ఓ పక్షి చిక్కుకుంది. ఆ ప్యానెల్లో నుంచి బయట పడేందుకు శతవిధాలా ప్రయత్నిస్తుంది. కానీ సాధ్యం కాలేదు. పక్కనున్న షాపులవాళ్లు చూసినా కాపాడలేని పరిస్థితి. బిజినెస్ పార్ట్నర్స్ మధ్య ఏర్పడిన వివాదం కారణంగా ఆ షాపును కొన్ని నెలల క్రితం కోర్టు సీజ్ చేసింది. షాపు తెరవాలంటే, కోర్టు అనుమతి తీసుకోవాల్సిందే. ఇందుకోసం జిల్లా కలెక్టర్, ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు కూడా రంగంలోకి దిగారు. దీనిపై స్పందించిన జడ్జి%ౌ% నేరుగా ఘటనా స్థలానికి చేరుకున్నారు. షాపును తెరిపించి, మూడు రోజులపాటు గ్లాస్ ప్యానెల్లో చిక్కుకున్న పక్షిని ప్రాణాలతో కాపాడారు. ఆ పక్షి%ౌ% స్వేచ్ఛగా గాల్లోకి ఎగిరిపోయింది.అయితే, పక్షుల మనుగడ నేడు ప్రమాదంలో పడింది. ఈ ఒక్క పక్షినైతే రక్షించగలిగారు. కానీ, పట్టణీకరణ, అడవుల నిర్మూలన, కాలుష్యం, వ్యవసాయంలో రసాయనాల వినియోగం వల్ల పక్షుల ఆవాసాలు తగ్గిపోతున్నాయి. ఆహారం లభించక, విషపూరితమైన వాతావరణంలో జీవించలేక అనేక పక్షి జాతులు అంతరించిపోయే ప్రమాదం ఏర్పడింది. 'అభివృద్ధి క్రమం అంతా ప్రకృతి హక్కుల ఉల్లంఘనే' అంటారు పర్యావరణ కార్యకర్త సత్యశ్రీనివాస్. ఆధునిక సాంకేతికత అభివృద్ధి వల్ల పక్షుల మనుగడకు తీవ్రమైన నష్టం వాటిల్లుతోంది. సెల్టవర్ల నుంచి వచ్చే రేడియో తరంగాలు వీటిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. పక్షుల సంఖ్య తగ్గిపోవడం కేవలం ప్రకృతికి జరిగే నష్టం మాత్రమే కాదు, ఇది మానవాళి మనుగడకు కూడా పెను ముప్పుగా మారుతున్నది. పక్షులు, పర్యావరణం మనకు వారసత్వంగా లభించిన సంపద. ఈ సంపదను కాపాడుకోవడం ద్వారానే భవిష్యత్తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని అందించగలం. 'పక్షులను కాపాడటం అంటే, ప్రకృతిని కాపాడటం. ప్రకృతి లేని జీవితం అసంభవం' అని ఎల్డో లియోపోల్డ్ అంటారు. చిన్నచిన్న చర్యలే పెద్ద మార్పులకు నాంది